సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 22 డిసెంబర్ 2023 : పేజీలు 11

# పునరావాస చర్యలు చేపడతాం

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్:
నేషనల్ హైవే రోడ్డు విస్తరణ నేపథ్యంలో పక్కన గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు అండగా ఉంటామని, వారికి పునరావాస చర్యలు చేపడతామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నేషనల్ హైవే విస్తరణలో భాగంగా హయత్ నగర్ రేడియో స్టేషన్ ప్రధాన రహదారిపై గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న వారి కొన్ని గుడిసెలు తొలగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గురువారం ఆ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు గుడిసెవాసులు మాట్లాడుతూ బీఆర్ ఎస్ ప్రభుత్వంతో మాకు రక్షణ ఉందని, ఇప్పుడు అకస్మాత్తుగా వెళ్లాలంటే తాము ఎక్కడికి వెళ్లాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మీరందరూ ఆటోనగర్ క్రీడా గోడను ఆనుకుని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో మీరు కరెంటు, మూత్రశాలలు లేకుండా జీవనం సాగించారని, పలుమార్లు దొంగ కరెంటు అని అధికారులు కేసులు పెట్టారని గుర్తు చేశారు.

మిగతా 2లో

# జలమండలి మాజీ ఎండీ దానకిశోర్‌కు ఆత్మీయ సన్మానం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి ఇన్ని ఘనతలు సాధించిందంటే.. అది ఇంజినీర్లు, ఉద్యోగుల సహకారం వల్లే సాధ్యమైందని జలమండలి మాజీ ఎండీ, పురపాలక, పట్టణాభివృాఎద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ అన్నారు. జలమండలి ఇంజినీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకు ఖైరతాబాద్ లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ భవన్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆయన్ను.. జేఈఏ సభ్యులు, ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. జలమండలి ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వాళ్లందరి సహకారం వల్లే ప్రజలకు మంచి సేవలు అందించగలిగామన్నారు. హైదరాబాద్ నగరంలో వచ్చే 40 ఏళ్ల వరకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా మంచి ప్రణాళిక రూపొందించామన్నారు. ఇలాంటి ప్రణాళిక దేశంలో మరే నగరంలో లేదని పేర్కొన్నారు. రాబోయే కాలంలో జలమండలి అంతర్జాతీయ సంస్థలతో పోటీ పడే స్థాయికి చేరుకోవాలన్నారు. ఉద్యోగులంతా ఐక్యంగా పనిచేసి ప్రజలకు మరిన్ని మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. పలువురు ఉన్నతాధి కారులు, ఉద్యోగులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ.. జలమండలి ఉన్నంత కాలం.. ఆయన పేరు నిలిచే ఉంటుందని తెలిపారు. బోర్డులో అధిక కాలం పనిచేసిన ఎండీగానే కాకుండా.. సాధించిన విజయాల్లోనే ఆయన రికార్డు సృష్టించారని కొనియాడారు.

మిగతా 2లో

# ఉద్యమ జర్నలిస్టుల పాత్రను చరిత్రలో నమోదు చేయాలి

- ఉద్యమ జర్నలిస్టులు ముందుండి నడవండి
- మీ వెంట మేముంటాం.. ఎందాకైనా పోరాడుతాం
- ఉద్యమ పాత్రికేయుల పాత్రను చరిత్రలో లిఖించాలి
- సాధించుకున్న విషయాలను సమగ్రంగా రికార్డు చేయాలి
- గత అనుభవాలను, ఎదుర్కొన్న సవాళ్లపైనా చర్చ అవసరం
- ఉద్యమ జర్నలిస్టుల కార్యాచరణ సమావేశంలో వక్తల అభిభాషణ
- బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ వేదికగా చారిత్రాత్మక సమాలోచనలకు శ్రీకారం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టుల కోసం దశాబ్దకాలం తర్వాత ఓ వేదిక రూపొందడం చారిత్రక సన్నివేశమని, ఈ సందర్భం తెలంగాణ స్ఫూర్తిని చాటడంతో పాటు భవిష్యత్ తరాలకు ఓ దిక్సూచిగా మారాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. ఉద్యమ జర్నలిస్టుల పాత్రను చరిత్రలో నమోదు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఉద్యమ అనుభవాలు, సాధించుకున్న విషయాలపై సమగ్ర చర్చ జరగాలని, అందుకు జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలని అభిలాషించారు. తెలంగాణ ఉద్యమ సాధనలో ఎన్నోవిధాలుగా సమస్యలు ఎదుర్కొన్న జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకొచ్చే లక్ష్యంతో తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల కార్యాచరణ సమావేశం హైదరాబాద్లోని బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట్రంలోని నలుమూలల నుంచి జర్నలిస్టులు తరలిరాగా.. అందెశ్రీ విరచిత జయ జయహే తెలంగాణతో సమావేశం మొదలైంది. ఈ సందర్భంగా తెలంగాణ అమరులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు.

మిగతా 2లో

# జలమండలి మాజీ ఎండీ దానకిశోర్‌కు ఆత్మీయ సన్మానం

**మొదటి పేజీ తరువాయి :** బోర్డులో ఎన్నో ఏళ్లుగా ప్రమోషన్ రాని ఉద్యోగులకు.. పదోన్నతి కల్పించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. ఆయన హయాంలో దాదాపు 80 శాతం మంది ఉద్యోగులు ప్రమోషన్లు పొందారని గుర్తు చేశారు. తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, అధునాతన సాంకేతికత వినియోగంలో జలమండలిని దేశంలో ఇతర బోర్డుల కంటే ఉన్నతంగా నిలిపారన్నారు. వృాఎత్తిపై ఆయనకున్న ప్రేమ.. వాటర్ బోర్డును మరో ఎత్తుకు తీసుకెళ్లిందని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఈడీ డా. సత్యనారాయణతో పాటు ఇతర డైరెక్టర్లు, ఈస్కీ ఛైర్మన్ రామేశ్వర్ రావు, జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, జనరల్ సెక్రటరీ హరిశంకర్, ఇతర సభ్యులు, వాటర్ వర్క్స ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, జనరల్ సెక్రటరీ జయరాజ్, జలమండలి ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ, ఇతర సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ★మేనేజింగ్ డైరెక్టర్ గా.. జలమండలిపై దానకిశోర్ చెరగని ముద్ర★జలమండలి ఎండీగా పనిచేసిన పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గా పదోన్నతిపై వెళ్లారు. హెచ్ఎండీఏ, సీఎండీఏ కమిషనర్ గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన స్థానంలో సీ. సుదర్శన్ రెడ్డి నూతన ఎండీగా నియమితులయ్యారు. 1996 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన దానకిశోర్ 2016 ఏప్రిల్ 7న జలమండలి ఎండీగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఏకధాటిగా 2023 డిసెంబరు 17 వరకు ఎండీగా కొనసాగారు. జలమండలి చరిత్రలో సుదీర్ఘకాలం పనిచేసిన మేనేజింగ్ డైరెక్టర్ గా రికార్డు సృాఎష్టించారు. ఐటీ, రెవెన్యూ, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాకు విప్లవాత్మకమైన మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చారు. నగర ప్రజలకు వేసవి లోనూ తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకున్నారు. నగరంలో 100 శాతం మురుగు శుద్ధి చేయాలనే సంకల్పంతో ఎస్టీపీలు, ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

ఆయన నాయకత్వ లక్షణాలు, నిర్ణయాలతో తనదైన మార్కు చూపించారు. తన పనితీరుతో బోర్డుకు అనేక అవార్డులు తెచ్చిపెట్టారు. ఆయన నాయకత్వంలో బోర్డు పనితీరు, ప్రతిష్ఠను మరింత పెంచారు. వినియోగదారుల, అధికారుల, ఉద్యోగుల అభిమానాన్ని చూరగొన్నారు.

**★ప్రాజెక్టులు – సంస్కరణల వివరాలు..** ఆయన హయాంలో బోర్డులో కీలక ప్రాజెక్టులు రూపుదిద్దుకున్నాయి. అనేక సంస్కరణలు చేపట్టారు. వాటిల్లో కొన్ని..

1. హడ్కో ప్రాజెక్టు ద్వారా రూ.1900 కోట్లతో నగర శివారులో 56 రిజర్వాయర్ల నిర్మాణం. 2. మొండి బకాయిల వసూలుకు ఓటీఎస్ పథకం. 3. స్లమ్ వినియోగదారులకు రూపాయికే నల్లా కనెక్షన్ మంజూరు. 4. ఇంకుడు గుంతల ప్రాముఖ్యం తెలిపేందుకు వాక్ కార్యక్రమం, విస్తృాఎతమైన అవగాహన కల్పన. 5. నీటి విలువ తెలిపేందుకు.. జలం జీవం కార్యక్రమం. 6. తాగునీటి సరఫరా, స్టోరేజీ, ట్రాన్స్మిషన్, పంపింగ్ అంశాల్లో ఐఎస్ఓ ధ్రువపత్రం. 7. హైదరాబాద్ నగరానికి నిరంతర తాగునీటి సరఫరాకు రింగ్ మెయిన్ ప్రాజెక్టు రూపకల్పన, నిర్మాణం. 8. తాగు నీటి పరీక్షలు, నాణ్యతను పటిష్ఠం చేసేందుకు సెంట్రల్ లాబొరేటరీ నిర్మాణం. 9. 2017 లో మానవ రహిత మురుగు శుద్ధి సేవలు ప్రవేశ పెట్టారు. దీనికి ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ప్రశంసలు వచ్చాయి. 10. 2018 లో రూ. 770 కోట్లతో ఓఆర్ఆర్ ఫేజ్ –1, రూ.1200 కోట్లతో ఓఆర్ఆర్ ఫేజ్ –2 ప్రాజెక్ట్ నిర్మాణం. దీని వల్ల గ్రేటర్ అవతల, ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్న పలు గ్రామాలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. 11. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పార్కు నిర్మాణం. దీనికి అనేక పురస్కారాలు వచ్చాయి. దీంతో పాటు అనేక రాష్ట్రాల నుంచి అధికారుల బృాఎందం పరిశీలించారు. 12. 2020 లో హైదరాబాద్ పౌరులకు నెలకు 20 వేల లీటర్ల వరకు ఉచిత తాగు నీరు. 13. హైదరాబాద్ లో 100 శాతం మురుగు శుద్ధి లక్ష్యంగా రూ.3866 కోట్లతో 32 ఎస్టీపీల నిర్మాణం. 14. 2021 లో నగర ప్రజలకు తక్కువ ధరకే సెప్టిక్ ట్యాంకు సేవలు డయల్ ఎ సెప్టిక్ ట్యాంకర్ అందుబాటులోకి తీసుకొచ్చారు. 15. రాబోయే 40 ఏళ్ల వరకు హైదరాబాద్ నగరానికి తాగునీటి ఎద్దడి రాకుండా సుంకిశాల ప్రాజెక్టు రూపకల్పన, నిర్మాణం. 16. భవిష్యత్తును దృాఎష్టిలో పెట్టుకొని నగరానికి సీవరేజీ మాస్టర్ ప్లాన్ రూపకల్పన. 17. యాదాద్రి లో మురుగు నీటి వ్యవస్థకు ప్రణాళిక. 18. మ్యాన్ హోల్ క్లీనింగ్ కోసం సివర్ జెట్టింగ్ మిషన్లు, సివర్ క్రాక్ రోబోటిక్ యంత్రాలు. 19. మురుగు వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించేందుకు సిల్ట్ కార్టింగ్ వాహనాలు. 20. భారీ క్లోరిన్ సిలిండర్లను తరలించేందుకు జలమండలి ప్రత్యేక హైడ్రాలిక్ కార్గో వాహనాలు 21. మురుగు నీరు వ్యవస్థ బలోపేతానికి జోన్ – 3 సీవర్ నెట్వర్క్ ప్రాజెక్టు. 22. క్షేత్ర స్థాయిలో జరిగే పనుల పర్యవేక్షణకు ఎస్పీటీ బృాఎందాల ఏర్పాటు. 23. కార్మికుల సంక్షేమానికి ఆరోగ్య శిబిరాల నిర్వహణ, భద్రత కోసం పరికరాలు అందజేత. 24. ఐటీ సంస్కరణలు – నాణ్యత యాప్, ఈ – ఆఫీసు విధానం, యాన్యువల్ మెయింటెనెన్స్ సిస్టం (ఏఎంఎస్)25. బోర్డులో అర్హులైన ఉద్యోగులకు ఎప్పటికప్పుడు పదోన్నతులు కల్పించారు. 26. ఉద్యోగులకు హెల్త్ కార్డుల జారీ. 27. లాక్ డౌన్ సమయంలో నగర ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా, సమర్థమైన మురుగు నీటి నిర్వహణ. ఉద్యోగులకు టీకాలు.

**అవార్డులు రివార్డులు :** ఆయన హయాంలో జలమండలికి అవార్డుల పంట పండింది. వాటిలో కొన్ని.. గ్లోబల్ వాటర్ అవార్డు, హడ్కో అవార్డు, వాటర్ కన్జర్వేషన్ అవార్డు, అవార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్, తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్మెంట్ అవార్డు, టీఎస్ ఐపాస్ అవార్డు, వాటర్ ప్లస్ అవార్డు, పీఆర్ఎస్ఐ జాతీయ అవార్డులు, ఉత్తమ యాజమాన్య అవార్డు, అమృాఎత్ టెక్నాలజీ ఛాలెంజ్ అవార్డు, స్కోచ్ అవార్డు, వరల్డ్ వాటర్ అవార్డు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అవార్డు, గ్లోబల్ ఇన్నోవేషన్ ఇన్ వాటర్ టెక్నాలజీ అవార్డు, తెలంగాణ రాష్ట్ర ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డు, తెలంగాణ ఎక్సలెన్స్ అవార్డు, ఉత్తమ ఎస్టీపీ తదితర అవార్డులు ఆయన హయంలోనే వచ్చాయి.




# పునరావాస చర్యలు చేపడతాం

**మొదటి పేజీ తరువాయి :** తానే దగ్గరుండి అధికారులతో మాట్లాడి మీపై కేసులు లేకుండా మాట్లాడానని తెలిపారు. అంతర్జాతీయ బస్ టెర్మినల్ ప్రతిపాదనలో భాగంగా మిమ్మల్ని అక్కడ నుంచి తరలించి హయత్ నగర్ రేడియో స్టేషన్ దగ్గరకు తరలించినట్లు పేర్కొన్నారు. మీకు కరెంటు మీటర్లు ఇప్పించడమే కాకుండా తాగునీరు, డ్రైనేజీ, మూత్రశాలలు, స్ట్రీట్ లైట్స్, విధి వ్యాపారుల లైసెన్స్ తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఇప్పుడు రోడ్డు విస్తరణలో భాగంగా మీ గుడిసెలు తొలగించాలని అధికారులు తెలిపిన నేపథ్యంలో రంగారెడ్డి కలెక్టర్ తో రెండు సార్లు మీటింగ్ ఏర్పాటు చేశామని, అనివార్య కారణాల వల్ల ఆ మీటింగ్ వాయిదా పడిందని తెలిపారు. మరోసారి కలెక్టర్ తో మాట్లాడి మరొక్కచోట పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## కులీ కుతుబ్ షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సృజన టెక్ ఫెస్ట్-2023 కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పాతబస్తీ కులీ కుతుబ్ షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సృజన టెక్ ఫెస్ట్–2023 కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. పాలిటెక్నిక్ కోర్సు విద్యార్థుల్లోని సృజనాత్మకతను,పరిశోధన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సృజన టెక్ ఫెస్ట్ నిర్వహిస్తున్నారు. కాలేజీ స్థాయిలో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. కాలేజీస్థాయిలో ఏంపిక చేసిన ప్రాజెక్టును జిల్లా స్థాయి టెక్ ఫెస్ట్‌లో ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సైదులు పర్యవేక్షణాధికారిగా వ్యవహారించారు. ఇనిస్టిట్యూషనల్ కో–ఆర్డినేటర్‌గా డా. ఎం. శివనందిని,మెకానికల్ బోర్డు కో–ఆర్డినేటర్ పి.వి.సి.కె.సుభాషిణి,అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ సి. జైశివరావు వ్యవహారించారు. ప్రింటింగ్ శాఖాధిపతి మాధవిలత,అనురాధలుకూడ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొ.మధుసూదన్,మెకానికల్ డిపార్టుమెంట్,ఓ.యు. కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్స్ హైదరాబాద్,సి.ఐ.టి.డి.,అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్‌కూడ పాల్గొన్నారు.

**ప్రాజెక్టుల వివరాలు ఇలా ఉన్నాయి.....** జిల్లాలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్,ఆటోమొబైల్ ఇంజినీరింగ్ కోర్సుల విద్యార్థులు,ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ మాసబ్‌ట్యాంక్ కళాశాల సేల్స్ అండ్ రీజనరేటివ్ పవర్డ్ ఏలక్ట్రిక్ గో–కర్ట్ (మెకానికల్ విభాగం),ఆటో డిటెక్టర్ విత్ వెహికల్ కంట్రోలింగ్ ఇంజినీరింగ్ విభాగం, కుడా ప్రభుత్వ పాలిటెక్నిక్ మెకానికల విభాగంలో బోర్‌వెల్ రెస్క్ మెకానిజమ్ ప్రాజెక్టు ప్రదర్శించారు. మొదటి బహుమతిగా మాసబ్‌ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రదర్శించిన ప్రాజెక్టు మొదటి బహుమతిగా ప్రకటించారు. రెండవ బహుమతిగా కులీ కుతుబ్ షా కళాశాల ప్రదర్శించిన ప్రాజెక్టుకు ప్రకటించారు. మూడవ బహుమతిగా మాసబ్‌ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ఆటోమొబైల్ విభాగం ప్రదర్శించిన ప్రాజెక్టును ప్రకటించారు.

# ఉద్యమ జర్నలిస్టుల పాత్రను చరిత్రలో నమోదు చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**జనంసాక్షి ఎడిటర్ ఎంఎం రహమాన్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా పూర్వ లోకాయుక్త, సుప్రీం కోర్టు న్యాయమూర్తి (రిటైర్డ్) జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె శ్రీనివాస్, సింగరేణి సకలజనుల సమ్మె కన్వీనర్ ఎండి మునీర్ హాజరయ్యారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... జర్నలిస్టుల్లో అనేకమంది చేదు అనుభవాలు చవిచూశారనీ, ఈ విషయం జర్నలిస్టు రఫీ కన్నీళ్లలో కనబడిరదని అన్నారు. అవి భావోద్వేగంతో వచ్చినవే కాదు.. ఎన్నో అంశాలు మనల్ని తడుముతున్నాయని అన్నారు. సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఒక్కో గాథ ఉందన్నారు. ఎవ్వరైనా స్వేచ్ఛను సమర్థించకూడదని, సమర్థిస్తే అది నిరంకుశానికి దారితీస్తుందని హెచ్చరించారు. డిఫెక్టెడ్ పొలిటికల్ పార్టీ పేరిట మంత్రులను సైతం బొమ్మలుగా మార్చేశారని విమర్శించారు. సంస్కారం, నమత్ర కావాలని కోరుకున్నారు కాబట్టే ప్రభుత్వాన్ని మార్చేశారని వ్యాఖ్యానించారు. ఫలితాలు వెలువడిన రోజే తెలంగాణ ప్రజల మీదినుంచి బరువు దిగిపోయిందని కోదండరాం అనడం గత పాలనకు అద్దం పడుతోందని వివరించారు. స్వేచ్ఛకు ఉండే ప్రాముఖ్యతను గుర్తించినందుకే జర్నలిస్టులంతా ఇక్కడికొచ్చి మాట్లాడుతున్నారని, ఈ వేదికను బలోపేతం చేసుకుని కమిటీని రూపొందించుకోవాలని సూచించారు. ఉన్నవాళ్లందరినీ ఏకతాటిపైకి తేవాలన్నారు. ప్రతిసారి గత 70ఏళ్ల చరిత్ర చెప్పుకోవాల్సిన అవసరం లేదని, 2014 తర్వాత జరిగినదే చర్చలోకి తీసుకోవాలని చెప్పారు. ఈ పదేళ్లలో ఎవరు బాగుపడ్డారు? ఎవరి కడుపులు నిండాయో గుర్తించాలన్నారు. ఈ అంశాన్ని చరిత్రగా రాయాల్సిన అవసరం ఎంతెనా ఉందన్నారు. జర్నలిస్టులకు నివాసమే కాదు, ఎలాంటి భద్రతా లేదన్నారు. మనుగడ ఎలా సాగించాలన్న సవాల్ను అధిగమించేందుకు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యాచరణలో జర్నలిస్టుల వెంట తాముంటామని, ఎంతవరైనా పోరాడుతామని స్పష్టం చేశారు.ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. ఈ సమావేశాన్ని చూస్తే నిరంకుశత్వం ఇంతమందిలో ఉన్నదా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. ఈ నిరంకుశత్వాన్ని పోగొట్టడం కోసం కీలకమైన పాత్ర ఇప్పుడే మొదలెందన్నారు. సమిష్టి వనరులను ఎవరు కొల్లగొట్టారో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలపై అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటివరకు సర్కారు వద్దకు ఫైళ్లకు సరైన పరిష్కారం లేదని, వాటిగురించి అడిగే ధైర్యమూ ఎవరికీ లేకపోయిందని చెప్పారు. ఇన్నిరకాల నియంతృాఎత్వంపై గ్రంథస్థం చేయాలని, ఒక వ్యక్తి ఆధిపత్యానికి దారితీసిన పరిస్థితులను మననం చేయాలని చెప్పారు. స్వేచ్ఛను ఆస్వాదించాలి.. అణిచివేతను అధ్యయనం చేయాలన్నారు. ఇటీవల ఎన్నికల ఫలితాల ద్వారా వాట్సప్ కాల్ నిషేధించామని కొందరు చెప్తుండటం గమనించాల్సిన విషయమన్నారు. ముళ్లకంచెలను తొలగించినప్పుడు బెర్లిన్ గోడను కూలగొట్టినంత ఆనందం కలిగిందన్నారు. ఆలోచిస్తే ఇలాంటివెన్నో తారసపడతాయన్నారు. ఈ కొత్త వేదిక కోసం ఒక ప్రత్యేక కమిటీ వేసుకోవాలని, సమన్వయంతో సాగాలని సూచించారు. ఇప్పటి తెలంగాణ పునర్నిర్మాణంలో పాత్రులు కావాల్సిన అవశ్యకత ఎంతెనా ఉందన్నారు. సాధించిన విషయాల్ని రికార్డు చేయడంతో పాటు అన్నిటిపైనా చర్చ చేయాలని సూచించారు. జర్నలిస్టులు కీలక బాధ్యతలు నిర్వర్తించాలి.. యూనియన్ల పనితీరును వెలుగులోకి తేవాలన్నారు.ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల కోసం వేదిక అవసరం ఉందని తాను బలంగా నమ్ముతున్నట్టు చెప్పారు. గతంలో అనేక సందర్భాల్లో, అనేక వేదికలపై సీఎం కేసీఆర్ తన అహంకారాన్ని ప్రదర్శించినా ఎవ్వరూ నిరసన తెలిపిన పాపాన పోలేదన్నారు. జర్నలిస్టుల్లో ఉద్యమ స్ఫూర్తి కొరవడిరదని ఇలాంటి ఉదంతాలు గుర్తుచేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ఉద్యమ జర్నలిస్టుల పాత్ర ఎలాంటిదో నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదివరకు కొంత జరిగినా సమగ్రత రాలేదన్నారు. దేశ ఉనికి కోసం చరిత్ర రాసుకున్నాం కానీ, తెలంగాణ విషయంలో ఇప్పటివరకు జరగకపోవడం బాధాకరమని, ఇకనైనా మొదలుకావాలని ఆకాంక్షించారు. నిర్బంధం మీద డాక్యుమెంటరీ తీసుకురావాలని కోరారు. ఈ కార్యాచరణలో భాగస్వామ్యం చేయడం తన అదృాఎష్టమన్నారు. అనంతరం తాటికొండ రమేష్ బాబు తీర్మానాలను ప్రవేశపెట్టగా.. జర్నలిస్టులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఉద్యమ జర్నలిస్టుల కార్యాచరణలో భాగంగా తాత్కాలిక కన్వీనర్గా ఎంఎం రహమాన్ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వీక్షణం ఎడిటర్ ఎన్ వేణుగోపాల్, కందుకూరి రమేష్ బాబు, సీనియర్ రిపోర్టర్ మల్లయ్య గౌడ్, సుదర్శన్, పీఎస్ రవీంద్ర, రఫీ, పసునూరి రవీందర్, ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తబ్లిగి జమాతే సమావేశాన్ని అడ్డుకొని తీరుతాం : వి. హెచ్.పి




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఉగ్రవాద సంస్థ కార్యకలాపాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం దుర్మార్గమని.. అది చట్ట విరుద్ధమని విశ్వహిందూ పరిషత్ ఆరోపించింది. ఉగ్రవాద కార్యకలాపాలకు రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు కేటాయించడం విద్రోహక చర్య అని విమర్శించింది. వచ్చే జనవరి 6,7 , 8 తేదీలలో వికారాబాద్ జిల్లా పరిగి సమీపంలో మూడు రోజులపాటు జరిగే తబ్లిగి జమతే సమావేశం చట్ట విరుద్ధమన్నారు. ఈ మేరకు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ రెడ్డి, పండరినాథ్, ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివ రాములు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. బలవంతపు మత మార్పిడి, లవ్ జిహాద్ లను ప్రోత్సహిస్తూ సమాజంలో చిచ్చు పెట్టే ఇలాంటి కార్యక్రమాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. పోలీస్ యంత్రాంగం స్పందించి వెంటనే సమావేశం అనుమతిని రద్దు చేయాలన్నారు. లేదంటే విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉగ్రవాద కార్యకలాపాలు విస్తృాఎతమవుతున్నాయని ఆరోపించారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే ఈ కార్యక్రమాన్ని రద్దు చేయాలన్నారు. టెర్రరిజం, ఇస్లాం వ్యాప్తి, ప్రలోభాలకు గురి చేస్తూ మతమార్పిడులకు పాల్పడటం వంటి కార్యక్రమాలకు శిక్షణ ఇచ్చే తబ్లిగీ జమాతే సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు కేటాయించడం ఏమాత్రం తగదు అన్నారు. నిధుల మంజూరు పై అవసరమనుకుంటే న్యాయపోరాటం చేస్తామని, హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు. రాష్ట్ర గవర్నర్, హైకోర్టు, డీజీపీ లను సంప్రదించి ఈ విషయంపై ఫిర్యాదు చేస్తామని విశ్వహిందూ పరిషత్ నేతలు స్పష్టం చేశారు. ముస్లిం దేశాలే తబ్లిగి జమాతే కార్యకలాపాలను నిషేధిస్తూ చట్టం చేస్తున్నాయని గుర్తు చేశారు. కానీ భారతదేశంలో ఇస్లాం వ్యాప్తి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించడం దేనికి సంకేతం అని వారి ప్రశ్నించారు. ఈ దేశ సంప్రదాయం, అస్తిత్వం పై దాడి చేసే ఉగ్రవాద మూఖలను పెంచి పోషించడం కాంగ్రెస్ అవలం బిస్తున్న హిందూ వ్యతిరేక చర్య అని వారు ఘాటుగా స్పందించారు. ఇస్లామిక్ టెర్రరిస్టు సంస్థలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను యావత్ ప్రపంచానికి తెలియజేస్తామని.. హిందూ సమాజాన్ని చైతన్యం చేసి తబ్లిగి జమాతే సంస్థ కార్యకలాపాలు అడ్డుకొని తీరుతామని వారు హెచ్చరించారు.కాంగ్రెస్ రక్తంలోనే ముస్లిం డిఎన్ఏ దాగి ఉందని.. అది నేడు మరోసారి రుజువైందని వారు పేర్కొన్నారు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, సమావేశాలకు అనుమతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే విశ్వహిందూ పరిషత్ , బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళన కార్యక్రమాలకు పిలువునిస్తామని నేతలు హెచ్చరించారు. ప్రపంచమంతా శాంతి వైపు పరుగులు తీస్తుంటే.. కాంగ్రెస్ మాత్రం విద్వేషాల వైపు అడుగులు వేస్తోందని వారు దుయ్యబట్టారు.

# నైకా కాస్మెటిక్స్ కొత్త గ్లామరస్ కలర్ ఐలైనర్ ఐ పెన్సిల్‌ను ప్రవేశపెట్టింది




హైదరాబాద్,మేజర్ న్యూస్ : నైకా కాస్మటిక్స్ కొత్త గ్లామర్ ఐస్ కలర్డ్ ఐలైనర్ ఐ పెన్సిల్ ను ప్రవేశపెట్టింది.అందంలో అత్యున్నత ట్రెండ్ సెట్టర్ అయిన నైకా కాస్మెటిక్స్ కొత్త గ్లామరస్ కలర్ ఐలైనర్ ఐ పెన్సిల్ తో మీ మేకప్ రొటీన్ ను మార్చడానికి సిద్ధంగా ఉన్నందున, బేసిక్ బ్లాక్ ను దాటి వెళ్లాల్సిన సమయం ఇది. మీ సింపుల్ లైనర్ ను రంగుల కాలీడోస్కోప్ కు మార్చండి మరియు బోల్డ్, అందమైన మరియు పూర్తిగా ఉల్లాసకరమైన కళ్ళ ప్రపంచంలోకి దూకడానికి సిద్ధంగా ఉండండి. ఈ అద్భుతమైన సేకరణ గొప్ప మరియు శక్తివంతమైన రంగుల శ్రేణిని అందిస్తుంది, ఇది ప్రతి కంటి రంగును ప్రేరేపించడానికి మరియు పెంచడానికి రూపొందించబడింది.

## ఉప రాష్ట్రపతిని అవమానించడం సిగ్గుచేటు : బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రజల మద్దతుతో ఎన్నికలలో గెలిచి, ప్రజల మనోభావాలను కొంతమంది ఎంపీలు దెబ్బతీయడం దారుణమని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు ఘాటుగా ఆరోపించారు. పార్లమెంట్ లో సభ నియమాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన కారణంగా పార్లమెంట్ లో సస్పెండైన ఎంపీలు ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖర్ ని అవహేళన చెయ్యడం సిగ్గుచేటని నిరసిస్తూ గౌతమ్ రావు ఆధ్వర్యంలో బర్కత్ పుర చమాన్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సంధర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ ప్రజల మద్దతుతో గెలిచిన ఎంపీలు పార్లమెంట్ లో ప్రజలను అవమానించడం ఘోర అవమానమని ఆయన ఆరోపించారు. సస్పెండైన ఎంపీలు మొదట క్రమశిక్షణ, సంస్కారం నేర్చుకోవాలని గౌతమ్ రావు హితవు పలికారు. పార్లమెంట్ నియమాలను, ప్రజలను విపక్షాలు గౌరవించాలని గౌతమ్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణయాదవ్, మహిళామోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి, కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, నేతలు అజయ్, సూర్య ప్రకాష్ సింగ్, రాహుల్ చంద్ర, రమేష్ యాదవ్, మల్లిఖార్జున్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# భవాని కాలనీ శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భవాని కాలనీలోగల శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంలో గురువారం యశ్వంత్‌రెడ్డి కుటుంబం తరపున భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి గణేష్ జోషి ప్రత్యేకంగా బాబా విగ్రహానికి అర్చన నిర్వహించి,అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు,ఆశోక్‌కుమార్,కృష్ణా యాదవ్,శివప్రసాద్‌లకు తీర్థ,ప్రసాదాలను అందజేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.



**ఎర్రగడ్డ....** పరిసరాల పరిశుభ్రత మనందరి బాద్యత అంటు బల్దియా శాఖ తీసుకుంటున్న చర్యల కారణంగా ఎలాంటి ఫలితాలు రాకపోవడంతో ఆ శాఖ అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారానికి శ్రీకారం చుడుతు న్నారు. డాన్‌భాస్కో స్కూల్ ఎదురు గా ఉన్న డంపింగ్ పాయింట్ లో చెత్త వేయకూడదని ఎన్ని ప్రయత్నాలు చేసినా ఏలాంటి మార్పు రాకపోవడంతో జీహెచ్ఎంసీ శాఖ సర్కిల్ 19 శానిటరి సూపర్ వైజర్ విజయ్‌కుమార్ సిబ్బంది సహకారంతో అక్కడ ముగ్గులు వేయించి పూల తొట్టీలు ఏర్పాటు చేయడంతో గత మూడు రోజుల నుండి అక్కడ శుభ్రంగా కనిపిస్తుంది. విజయ్‌కుమార్‌తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఏలు రవి, చందు, అహ్మద్, చైతన్య అలాగే సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్ ట్రిప్ల నుండి విదేశీ విహారాల వరకు ఈ సెలవు సీజన్లో ప్రయాణంలో ఆదా చేసుకోవడానికి క్రెడిట్ కార్డు మీకు ఎలా సహాయపడతాయి - రోహిత్ చిబ్బర్ , క్రెడిట్ కార్డ్స బిజినెస్ హెడ్ , పైసాబజార్

హైదరాబాద్, మేజర్ న్యూస్; ట్రావెల్ క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు ఎయిర్ మైళ్లు, ఉచిత విమానాలు, హోటల్ బసపై గణనీయమైన తగ్గింపు, కాంప్లిమెంటరీ ఎయిర్పోర్ట్ లాంజ్ యాక్సెస్ హోటల్ లాయల్టీ ప్రోగ్రామ్లకు సభ్యత్వం వంటి అనేక ఇతర ప్రయాణ ప్రయోజనాలను పొందడంలో సహాయపడుతుంది. కానీ, అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నందున, మీ కోసం ఉత్తమమైన ట్రావెల్ కార్డ్ను ఎంచుకోవడం మాత్రం కాస్త కష్టమే ! మీరు ప్రత్యేకంగా వెతుకుతున్నది మీకు తెలిస్తే, మీ ప్రయాణ ప్రాధాన్యతలకు సరిపోయే మరియు గరిష్ట విలువను అందించే సరైన కార్డ్ని మీరు కనుగొనవచ్చు. కో-బ్రాండెడ్ లేదా జనరల్ ట్రావెల్ కార్డ్ల నుండి ఎంచుకోండి విమానయాన సంస్థలు, హోటల్ చైన్లు లేదా ట్రావెల్ పోర్టల్ల సహకారంతో అనేక ట్రావెల్ క్రెడిట్ కార్డ్లు అందించబడతాయి. అయితే, అటువంటి కార్డ్లపై పొందిన రివార్డ్లు సాధారణంగా అనుబంధిత బ్రాండ్తో మాత్రమే రీడీమ్ చేయబడతాయి. మరోవైపు, సాధారణ ప్రయాణ క్రెడిట్ కార్డ్లు, బ్రాండ్కు పరిమితం చేయకుండా విమాన టిక్కెట్లు లేదా హోటల్ బస వంటి ప్రయాణ ఖర్చులను తగ్గించుకోవడానికి మీకు మరింత సౌలభ్యాన్ని అందిస్తాయి. అధిక-వ్యయం చేసేవారు అధిక రివార్డులు మరియు మైలురాళ్ల ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకోవాలి చాలా ట్రావెల్ క్రెడిట్ కార్డ్లు రివార్డ్ పాయింట్లు లేదా ఎయిర్ మైల్స్ రూపంలో వాల్యూ-బ్యాక్ను అందిస్తాయి, ఇది ఒక్కో కార్డ్కు భిన్నంగా ఉంటుంది. తమ క్రెడిట్ కార్డ్లపై ఎక్కువ ఖర్చు పెట్టే వినియోగదారులు అధిక రివార్డ్ రేట్తో ట్రావెల్ కార్డ్ కోసం వెతకాలి. ప్రయాణ ప్రోత్సాహకాలను పరిగణనలోకి తీసుకోండి

# ఇ-స్మార్ట్ షిఫ్ట్‌తో ప్రొ 8035ని ఆవిష్కరించిన ఐషర్



మాదాపూర్,,మేజర్ న్యూస్ : వీఈ కమర్షియల్ వెహికల్స్ లిమిటెడ్ వ్యాపార విభాగమైన ఐషర్ ట్రక్స్ బసెస్ పరిశ్రమ-ప్రముఖమైన-స్మార్ట్ షిఫ్ట్-ఆటోమేటెడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ తో తన ప్రో 8035 ని నేడు ఆవిష్కరించింది. విపరీత పరిస్థితులు ఉండే, సవాలు చేసే మైనింగ్ వాతావరణం కోసం ఈ వినూత్నత అనుకూలత అభివృద్ధి చేయబడింది. ఎక్స్ పీరియన్స్ ది ఎక్స్ ట్రీమ్ అనే సిద్ధాంతాన్ని ప్రతిబింబిస్తూ, ఐషర్ ప్రో 8035 ఇ-స్మార్ట్ టిప్పర్ మైనింగ్ కార్యకలాపాల సవాలు పరిస్థితుల కోసం రూపొందించబడింది. 350 హార్స్ పవర్తో, ప్రో 8035 ఇ-స్మార్ట్ టిప్పర్ తన విభాగంలో అత్యంత శక్తివంతమైన టిప్పర్గా నిలుస్తుంది. డ్రైవింగ్ వినూత్నత, శ్రేష్ఠతకు ఐషర్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పొడిగించిన పని గంటలు, అధిక శక్తి మరియు సామర్థ్యం అవసరమయ్యే మైనింగ్, నిర్మాణ రంగాల డిమాండ్ అవసరాలకు ఇది ఒక ఆదర్శవంతమైన ఎంపికగా ఉంటుది. కొత్త వాహనం డ్రైవర్ సౌలభ్యం, ఉత్పాదకతను పెంపొందించడం ద్వారా మొత్తం ఫ్లీట్ సామర్థ్యం, వినియోగ స్థాయిలను మెరుగుపరు స్తుంది. ఇది ఫ్లీట్ యజమానులకు పెట్టుబడిపై అధిక రాబడికి దారి తీస్తుంది. ఐషర్ ట్రక్స్ అండ్ బసెస్ కు తెలంగాణ ఒక ముఖ్యమైన మార్కెట్. ఐషర్ ప్రో 8000 సిరీస్ రాష్ట్రంలోని కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ల వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు గణనీయమైన తోడ్పాటును అందించింది.

## నగర పోలీస్ కమిషనరేట్‌లో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం రద్దు అవుతుందనే పుకార్లు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్. పాలనలో ప్రవేశపెట్టిన ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానంను రద్దు చేస్తారనే పుకార్లు బలంగా వినవస్తున్నాయి. ఫ్రెండ్లీ పోలిసింగ్ అని చెబుతూ,పోలీసులు నేరాలకు పాల్పడిన నిందితులతోకలిసి చెట్టాపట్టాలు వేసుకుంటున్నట్లు తీవ్ర ఆరోప ణలు వినవస్తున్నాయి. బి.ఆర్.ఎస్. పాలనలో రాష్ట్ర పోలీసు అధికారులు పూర్తిగా అధికా పార్టీకే వత్తాసు పలికి,ప్రతిపక్ష పార్టీలమీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన విషయాన్ని నూతన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి, బి.ఆర్.ఎస్. పాలనలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రశాంత వాతావరణంలో నిరసన చేసేందుకు సిద్ధం అయితే,అందుకు పోలీ సులు వెంటనే వారిని అరెస్టు చేయ డం, వారిని అదుపులోకి తీసుకోవ డం,వారి ఆశలకు అడ్డు వేయడంను కాంగ్రెస్ నేతలు భరించలేకపోయే

**CHANGE OF NAME**
I, ADLA SAHITH REDDY S/o. SRINIVAS REDDY R/o. Plot No.53, Arul Colony, Kapra, Ecil, Medchal-Malkajgiri District – 500062, my mother name has been mentioned in CBSE Marks Memo as ADLA LAVANYA REDDY. My mother's original name is ADLA LAVANYA

# హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానందకు అభినందనల వెల్లువ







కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ముచ్చటగా మూడవసారి కుత్బుల్లాపూర్ రాజకీయాల్లో చారిత్రాత్మకంగా భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానందకి స్థానిక ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద యువనేత కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానందని నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు నన్ను తమ ప్రతినిధిగా భావించి దీవిస్తూ ఇంతటి అఖండ విజయాన్ని అందించినందుకు సదా కృఎతజ్ఞుడనని అన్నారు. మీరందించిన ఇంతటి విజయంతో నాపై బాధ్యత మరింత పెరిగిందని అందరి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృఎద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో 'కోన్ ఎలివేటర్ ఇండియా' కార్యాలయం ప్రారంభం




హైదరాబాద్, మేజర్ న్యూస్: 'కోన్ ఎలివేటర్ ఇండియా' వరంగల్లో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది. వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి సమక్షంలో ఈ కార్యాలయం ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది. కోన్ కార్పొరేషన్ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థే ఈ కోన్ ఎలివేటర్ ఇండియా.. ఈ సందర్భంగా కోన్ ఎలివేటర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ గోస్సేన్ మాట్లాడుతూ తెలంగాణలో వరంగల్ అనేది చారిత్రక నగరం అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి కేవలం 150 కి.మీ దూరంలో ఉందన్నారు. ఈ కార్యాలయం తెలంగాణ రాష్ట్రంలో యాక్సెసిబిలిటీ, మొబిలిటీ సొల్యూషన్లను పెంపొందించడానికి కోన్ నిబద్ధతను సూచిస్తుందని తెలిపారు. ఈ ప్రాంతంలో రవాణా పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి వరంగల్ కార్యాలయం వ్యూహాత్మకంగా ఉందన్నారు. నైపుణ్యం కలిగిన నిపుణుల బృఎందం, అత్యాధునిక సౌకర్యాలతో కోన్ ఎలివేటర్ ఇండియా ఈ పరిసర ప్రాంతాలలో ప్రమాణాలు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. వరంగల్లో కొత్త కార్యాలయం వ్యాపార కార్యకలాపాల విస్తరణకు మాత్రమే కాకుండా స్థానిక కమ్యూనిటీతో లోతైన ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అమర్ శాఖమూరి, క్రెడాయ్ మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో వికలాంగుల పాత్ర చాలా కీలకం : బిజెపి నేత గౌతమ్ రావు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సమాజంలో వికలాంగులు సాధిస్తున్న విజయాలు మనందరికీ ఆదర్శమని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. అనంతరం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సంధర్భంగా నల్లకుంటలోని ఫీవర్ హాస్పిటల్ నుండి బర్కత్ పుర చమాన్ వరకు వికలాంగుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి భార్య కావ్యా కిషన్ రెడ్డి తో కలిసి గౌతమ్ రావు అతిథిగా హాజరై మాట్లాడారు. వికలాంగులు ఆర్థికంగా, సామాజికంగా వృఎద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని గౌతమ్ రావు ఈ సంధర్భంగా తెలియజేశారు. వికలాంగులకు ఎదురయ్యే సమస్యలను లెక్క చెయ్యకుండా కేవలం ఒక లక్ష్యం కోసం వారు చేసే కృఎషి, పోరాటం అద్భుతమని గౌతమ్ రావు కొనియాడారు. దేశంలో ఎంతోమంది వికలాంగులు గొప్ప గొప్ప విజయాలు సాధించారని ఆయన అన్నారు. నేటి కాలంలో వికలాంగులు సాధించే విజయాలు భవిష్యత్ సమాజానికి మార్గద ర్శకంగా ఉన్నాయని గౌతమ్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళామోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి, కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, బిజెపి నేతలు అజయ్, రమేష్ యాదవ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా 1,50,000 (ఒక లక్ష యాభై వేలు ) లెటర్ అందుకున్న సాయిరాం నగర్ నివాసి చిన్న బాబుకి గుండెల్లో రంధ్రం ఉందని సాయిరాం నగర్ మాజీ వార్డ్ మెంబర్ మచ్చ శ్రీకాంత్ గౌడ్ గారు ఎమ్మెల్యే గారి దృఎష్టికి తేవడం జరిగింది, చికిత్స నిమిత్తం మంజూరు చేయడం జరిగింది ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# నేడు కాంగ్రెస్ పార్టీ ధర్నా

అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేడు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఖైరతాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు డా.సి.రోహిణ్ రెడ్డి తెలిపారు. కాగా..నెక్లెస్ రోడ్,ఇందిరాగాంధీ విగ్రహం వద్ద పార్లమెంటులో కూటమి ఎంపీ లను అప్రజాస్వామికంగా సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తు ధర్నా నిర్వహించనున్నారు. పార్లమెంట్ నుండి 143 మంది ఎంపీ లను బీజేపీ ప్రభుత్వం సస్పెండ్ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రోహిణ్ రెడ్డి పిలుపునిచ్చారు.

## పెద్దపల్లి పార్లమెంట్ రేసులో మాతంగి హనుమయ్య



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః పెద్దపల్లి పార్లమెంట్, బారతీయ జనతా పార్టీ, అభ్యర్థిత్వం కోసం ఆపార్టీ సీనియర్ నాయకులు, సామాజిక, స్వచ్ఛంద సేవా కార్యక్రమ సేవకులు మాతంగి హనుమయ్య గురువారం రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేయడం జరిగింది. ఆయన వెంటసీనియర్ నాయకులు రెసికంటి అంజయ్య, సాగర్లతో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అందుబాటులో లేని కారణంగా పార్టీ కార్యాలయంలో బేరర్ లకు దరఖాస్తు అందచేశారు.గతంలో కరీంనగర్ లోని సబ్ జైల్లో మహిళా ఖైదీలకు క్రీడా పోటీలు,పలు కళాశాలల్లో విద్యార్థిల కు ఆర్థిక సహాయం, అవార్డులు,అందచేసి కరీంనగర్ వాప్తంగా గుర్తింపు పొంది తనకు బీజేపీ, పార్టీ పార్లమెంట్ టిక్కెట్ ఇస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా ఎడ్ల సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః అంబర్పేట్ నియోజకవర్గం ఇంచార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా పార్టీ కార్యాలయం లో కార్యకర్తలతో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమం లో జేడీ రాహుల్, ప్రణీత్ రెడ్డి, గాజుల గోపాల్,రాజశేఖర్,సాయి చంధర్, సన్నీ, షర్ఫ్,తదితరులు పాల్గొన్నారు.

## కాప్రాలో ఘనంగా ఎపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కాప్రా, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమప దకాలు అమలు చేస్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నరని గ్రేటర్ వైసిపి నాయకుడు సర్వేపల్లి రవికుమార్ అన్నారు. గురు వారం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాప్రాలో వైసిపి నాయ కులతో కలసి అనాధశ్రమంలో పండ్లు పంపిణీ చేసి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ పేదప్రజల కష్టాలు తెలుసుకునేందుకు సుధీర్గ పాథయాత్ర చేసిన అనుభ వంతో పేదల కష్టాల తీర్చేందుకు నవరత్నాలను అమలు చేస్తున్నరని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న మనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. పాలనవరంగా దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు అంధ్రలో అమలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి మరో ఇరువై సంవత్సరాలు అధికారంలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై.అయప్ప, కిష్ణముర్తి, సత్యానారయణ, బసవిరెడ్డి, పవన్, ప్రవీణ్ కుమార్, శంకర్ రెడ్డి, ప్రసాద్, నాగమణి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద విగ్రహ ఏర్పాటుకు యత్నం

## అభ్యంతరం వ్యక్తం చేస్తు నిరసన తెలిపిన మహాత్మా బసవేశ్వర సేవా సంఘం

## సంఘటనా స్థలాన్ని పరిశీలించి పనులు ఆపించిన పోలీసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం డబుల్ బెడ్ ఇండ్ల సముదాయం వద్ద రాజకీయ నాయకుడి విగ్రహ ఏర్పాటుకు కొంత మంది వ్యక్తులు యత్నించారు. అక్కడ ఉన్న మహాత్మా బసవేశ్వర విగ్రహం పక్కనే వంగవీటి మోహనరంగ విగ్రహానికి అంటు గురువారం ఉదయం కొంత మంది పనులు చేస్తుండగా విషయం తెలుసుకున్న మహాత్మా బసవేశ్వర సేవా సంఘం సభ్యులు అక్కడకు చేరుకొని విగ్రహం ఏర్పాటుకు అభ్యంతరం వ్యక్తం చేస్తు నిరసన చేపట్టారు. ఈ విషయాన్ని పోలీసులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో విషయం తెలుసుకున్న వనస్థలిపురం సిఐ డి. జలందర్‌రెడ్డి, ఎస్ఐ ఏడుకొండలు సంఘటనా స్థలానికి చేరుకొని అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు సాగించవద్దని పనులు నిలిపివేశారు. ఈ సందర్భంగా మహాత్మా బసవేశ్వర సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ వనస్థలిపురం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం పక్కనే ఉన్న విశ్వగురు మహాత్మా బసవేశ్వర విగ్రహం పక్కన కొంత మంది వ్యక్తులు రాత్రికి రాత్రి వంగవీటి మోహన రంగ విగ్రహ ఏర్పాటుకు ప్రయత్నాలు చేశారని ఈ విషయం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తు ఈ స్థలంలో ఎవరు ఎలాంటి విగ్రహాలు పెట్టవద్దని కోరారు. విగ్రహ ఏర్పాటుకు అభ్యంతరం వ్యక్తం చేసిన వారిలో మహాత్మా బసవేశ్వర సేవా సంఘం అధ్యక్షులు ఎం. ప్రభాకర్, ఉపాధ్యక్షులు దీపావళి శ్రావన్‌కుమార్, కార్యదర్శి కుషాల్‌కుమార్, జాయింట్ సెక్రటరీ సంతోష్ నీలకంఠప్ప, ఎం. శాంతికుమార్, అంజయ్య, గంగం శివశంకర్ తదితరులు ఉన్నారు.

# 350వ బెస్టౌండ్ సెంటర్‌ను ప్రారంభించిన హియర్సెన్స్ హియరింగ్ క్లినిక్ కలసి సిగ్నియా

సోమాజిగూడ/మేజర్ న్యూస్: డబ్ల్యూ ఎస్ ఆడియాలజీ గ్రూప్లోని అతిపెద్ద బ్రాండ్ అగ్రగామిగా ఉన్న సిగ్నియా, హైదరాబాద్లో తన 350వ బెస్టౌండ్ సెంటర్ను ప్రారంభించిది. ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయిని జరుపుకుంది. భారతదేశంలోని విభిన్నమైన నగరాల్లో ఒకటైన వినికిడి సంరక్షణలో విప్లవాత్మక మార్పులు చేయడంలో సిగ్నియా యొక్క కీలక పాత్ర. హైదరాబాద్ బయోటెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్ మరియు రిటైల్ వంటి రంగాలలో కూడా వేగవంతమైన అభివృద్ధిని సాధించిందనీ నిర్వాహకులు తెలిపారు.హైదరాబాద్ వంటి పట్టణ ప్రాంతాలు జీవనశైలి మరియు పర్యావరణ కారణాల వల్ల వినికిడి సమస్యలు పెరిగాయి. సిగ్నియా యొక్క తాజా బెస్టౌండ్ సెంటర్ను ప్రారంభించడం ద్వారా వినికిడి లోపం వల్ల ప్రభావితమైన వారికి అత్యధునిక వినికిడి సంరక్షణ పరిష్కారాలను అందించనుంది. ఈ కొత్త సదుపాయం వినూత్న వినికిడి చికిత్స సాంకేతికత, తగిన ఆడియోలాజికల్ సంప్రదింపులు మరియు హైదరాబాద్ చాలా మంది స్పెక్ట్రమ్ సేవలను అందిస్తుంది. హియర్సెన్స్ హియరింగ్ క్లినిక్లో చీఫ్ ఆడియోలజిస్ట్ ఎస్ కౌశిక్ ప్రభు మాట్లాడుతూ సిగ్నియాతో కలిసి మా హియర్సెన్స్




ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. వినికిడి లోపం ఉన్నవారి జీవితాలను మెరుగుపరచడానికి మరియు హైదరాబాద్ ఆరోగ్య సేవలను అందించనున్నాం అని తెలిపారు.బెస్టౌండ్ సెంటర్, వినికిడి సేవల అందిస్తుంది. ఇందులో అత్యాధునిక వినికిడి సహాయ సాంకేతికతలు, ఆడియోలాజికల్ సంప్రదింపులు మరియు హైదరాబాద్ జీవనశైలి అవసరాలకు అనుగుణంగా ఉన్నాయి. సిగ్నియాతో భాగస్వామ్యం అవడం చాలా ఆనందంగా ఉంది హియర్సెన్స్ హియరింగ్ క్లినిక్ చీఫ్ ఆడియోలజిస్ట్ ఎస్ కౌశిక్ ప్రభు అన్నారు. వినికిడి లోపం ఉన్న వారికి మంచి సేవలను అందించడానికి సిద్ధముగా ఉన్నాము అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా, వినికిడి లోపం అనేది 1.6 బిలియన్ల మందిలో ఉన్న సమస్య. వీరిలో, సుమారు 430 మిలియన్లు తీవ్రమైన వినికిడి సమస్యలతో బాధపడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ గణాంకాలు 2050 నాటికి 2.5 బిలియన్లకు పెరుగుతాయని అంచనా వేసింది, 700 మిలియన్ల మంది వినికిడి సమస్యలు ఎదుర్కొం టారని అంచనా. 20% మందికి మాత్రమే వినికిడి సహాయాలు అందుబాటులో ఉన్నాయి. ఈ వినికిడి సమస్య వల్ల ఒంటరితనం, మానసిక ఆరోగ్య సవాళ్లు, అభిజ్ఞా వైఫల్యాలు మరియు కెరీర్ అవకాశాలకు ఆటంకం కలిగిస్తుంది. ఈ సమస్య నుంచి దూరం చేసేందుకు సిగ్నియా ఉంది. అన్ని వయసుల వారిని వినికిడి ని పరిష్కరించడమే కాకుండా సామాజిక మరియు వ్యక్తిగత కోణంలో వినికిడి లోపం యొక్క విస్తృఎత పరిణామాలకు వ్యతిరేకంగా ఒక కోర్సును చార్ట్ చేస్తుందనీ పేర్కొన్నారు.

# ఒన్ విష్ ఎట్ ఎ టైమ్' క్రిస్మస్ ఆనందాన్ని పంచుకున్న గోద్రెజ్ విక్రోలి కుసినా



హైదరాబాద్, మేజర్ న్యూస్: క్రిస్మస్ పండుగ సమీపిస్తున్న తరుణంలో, గోద్రెజ్ విక్రోలి కుసినా తమ ఒన్ విష్ ఎట్ ఏ టైమ్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్లో ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. డెయిరీ బ్రాండ్ గోద్రెజ్ జెర్సీ మరియు రెడీ-టు-కుక్ ఫ్రోజెన్ స్నాక్స్ బ్రాండ్ గోద్రెజ్ యుమ్మీజ్ మద్దతుతో, నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా, గోద్రెజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మరియు అసోసియేటెడ్ కంపెనీలు జాయ్ ఆఫ్ గివింగ్ నెలను పిల్లలతో కలిసి జరుపుకున్నాయి. నగరంలోని మెహబూబియా గర్ల్స హైస్కూల్లో ఈ వేడుకలు జరిగాయి, అక్కడ పిల్లలు శాంటాతో కలిసి కరోల్ గానం మరియు గోద్రెజ్ జెర్సీ సీఈఓ భూపేంద్ర సూరితో కలిసి కప్కేక్ అలంకరణతో సహా అనేక వినోద కార్యక్రమాలలో నిమగ్నమయ్యారు. నవంబర్ చివరి వారంలో ముంబైలో జరిగిన ఇండియా ఫుడ్ అండ్ బెవరేజెస్ అవార్డ్స్ 2023లో గోద్రెజ్ విక్రోలి కుసినా ఒన్ విష్ ఎట్ ఏ టైమ్ లో భాగంగా క్రిస్మస్ ట్రీ ని పరిచయం చేసింది. ఈ కార్యక్రమం పై గోద్రెజ్ జెర్సీ సీఈఓ భూపేంద్ర సూరి మాట్లాడుతూ, గోద్రెజ్ గ్రూప్లో, మేము ఎల్లప్పుడూ సమాజానికి తిరిగి ఇవ్వడం మరియు ప్రజల జీవితాల పై సానుకూల ప్రభావం చూపడంపై నమ్మకం ఉంచాము. అదే భావనతో, గోద్రెజ్ జెర్సీలో 'ఒన్ విష్ ఎట్ ఏ టైమ్' కార్యక్రమం కోసం గోద్రెజ్ విక్రోలి కుసినాతో భాగస్వామి కావడం ఒక గౌరవంగా భావిస్తున్నాము. ఈ సంబరాల్లో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు అందుకుంటున్న చిన్నారుల కళ్లలో ఉత్సాహం, ఆనందం చూడటం నిజంగా మనసుకు హత్తుకునేలా ఉంది. జీవితకాలం పాటు నిలిచిపోయే జ్ఞాపకాలను సృష్టించడంలో మేము ఒక పాత్ర పోషిస్తున్నందుకు గర్విస్తున్నాము మరియు ఈ సంతోషకరమైన సమయం వారి హాలిడే సీజన్ను ప్రకాశవంతం చేస్తుందని మేము ఆశిస్తున్నాము అని అన్నారు

# శ్రీ రమణ కాలనీలో నెలకొన్న వైన్ షాపును వెంటనే తొలగించాలి

## కాలనీవాసుల డిమాండ్






కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హస్తినావురం డివిజన్ జెడ్.పి రోడ్డు శ్రీరమణ కాలనీలోనీ వైన్స్ షాప్ ను తొలగించాలని గత నాలుగు రోజు లుగా కాలనివాసులు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్ర మాలు చేపడుతున్నారు. గురువారం చేపట్టిన కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కంచర్ల శివారెడ్డి హాజరై వారికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ జనవాసాల మధ్య మద్యం విక్రయ షావులను నిర్వహించడం చట్టవిరుద్ధమని, తక్షణమే నెలకొల్పిన వైన్ షావును తొలగించాలని సంబంధిత ఎక్సైజ్ శాఖ ను డిమాండ్ చేశారు. కాలనివాసులు మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అభివృఎద్ధి చెందుతున్న కాలనీలలో మద్యం షావ్కు అనుమతులు ఇస్తే.. నిత్యం అనేక సమస్యలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలోని ప్రధాన రహదారిపై వైన్ షాప్ నిర్వహిస్తే ప్రశాంతతకు భంగం కలిగే ప్రమాదం ఉందని, మందుబాబులు తాగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. స్థానిక ప్రజల నుండి వైన్ షాప్ పెట్టొద్దని తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు. అందుకే అలాంటి నిర్ణయాలను వెంటనేఉపసంహరించుకోవాలని అన్నారు. కాలనీవాసుల ఆకాంక్ష మేరకు వైన్ షావును తొలగించని ఎడల రానున్న రోజుల్లో ధర్నా కార్యక్రమాల్ని తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా కాల నివాసులు హెచ్చరించారు. కార్యక్రమంలో కాంతారెడ్డి, గోవర్ధన్ రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కారం చూపుతాము : పర్యటించిన శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించెందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కృఎషి చేస్తున్నామని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ శంభీపూర్ 26వ వార్డులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ స్థానికులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృఎద్ధికి ఎల్లవేలలా కృఎషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. అనంతరం వార్డులోని ప్రజా సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంది



## మాధవరం కాంతారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ప్రతిపక్షాలు ఎలా నాశనం చేస్తున్నాయో చెప్పడానికి రాహుల్ గాంధీ చర్యలే ఉదాహరణ అని కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు మండిపడ్డారు. పార్లమెంటు సమావేశాల్లో భాగంగా సస్పెండ్ చేయబడిన ప్రతిపక్ష ఎంపీలలో ఒకరైన బెనర్జీ, పార్లమెంట్ మకర ద్వార్ వద్ద రాజ్యసభ ఛైర్మన్-భారత ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధంఖర్ ని ఎగతాళి చేస్తున్న దృృశ్యాలను రాహుల్ గాంధీ తన మొబైల్ ఫోన్లో రికార్డ్ చేసి సోషల్ మీడియా ప్లాట్ఫామ్లో ఆ వీడియోను పోస్ట్ చేయడాన్ని ఖండిస్తూ గురువారం కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి కార్యాలయం ఎదుట అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీరుకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాధవరం కాంతారావు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీల చర్యలు టీఎంసీ, కాంగ్రెస్ పార్టీల తీరు యావత్ దేశం సిగ్గుపడేలా చేసిందని అన్నారు. పార్లమెంట్ నాటకాలకు తావు లేదు, ప్రతిపక్షాలు వ్యతిరేకతను నమోదు చేయడానికి పద్ధతులు ఉంటాయని అన్నారు. కానీ ఉపరాష్ట్రపతిని అవహేళన చేయడం అవమానించడం ప్రజాస్వామ్యానికి తగదు అని అన్నారు. ప్రతిపక్షాలు ప్రజాస్వామ్యాన్ని ఎలా నాశనం చేస్తున్నాయో చెప్పడానికి ఈ చర్యనే ఉదాహరణ అని అన్నారు. సస్పెండ్ చేయబడిన ప్రతిపక్ష ఎంపీలలో ఒకరైన బెనర్జీ, రాజ్యసభ ఛైర్మన్ను ఎగతాళి చేయడం దాన్ని రాహుల్ గాంధీ తన మొబైల్ ఫోన్లో చిత్రీకరించడం ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉండదు అని మండిపడ్డారు. రాజ్యసభ ఛైర్మన్-భారత ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధంఖర్ కి వెంటనే టీఎంసీ కాంగ్రెస్ పార్టీల సభ్యులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా కాంతారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు , తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు సూర్యప్రకాష్ రావు, మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ , సురేందర్ రెడ్డి, మనోహర్, రవి కుమార్ గౌడ్, సత్యమూర్తి, వినోద్ కుమార్ గౌడ్, కొడిచెర్ల వినోద్, శ్రీనివాస్, మల్లేష్, ప్రేమ్ కుమార్, సుగుణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ పాలన చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది

## బండి మధుసూదన్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని వైయస్సార్ పార్టీ నాయకులు బండి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి 51వ జన్మదిన పురస్కరించుకొని కూకట్ పల్లి బాలాజీ నగర్ విజయదుర్గ హోటల్ దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండి మధుసూదన్ రెడ్డి హాజరై కేక్ కటింగ్ చేసి సీఎం జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడుగా నిల్చారని అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి అని అధికారంలోకి వచ్చిన నాటి నుంచి యావత్ దేశం రాష్ట్రం వైపు చూసేలా పాలన సాగిస్తున్నారని తెలిపారు. కులమత వర్గ రాజకీయ భేదాలు చూడకుండా ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయాలని సంకల్పంతో పనిచేస్తూ పేద ప్రజల జీవనం ప్రమాణం పెంచేలా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఐస్క్రీం వెంకట్ రెడ్డి, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రాన్యూల్స్ 'పాంటోప్రజోల్ సోడియం' టాబ్లెట్‌లకు ఏఎన్‌డీఏ ఆమోదం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : జీర్ణ కోశ వ్యాధుల చికిత్సకు ఉపయోగించే 'పాంటోప్రజోల్ సోడియం'మాత్రలకు యూఎస్ ఫుడ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యూఎస్ ఎఫ్ డీ ఏ) తన సంక్షిప్త కొత్త డ్రగ్ అప్లికేషన్ (ఏ ఎన్ డీ ఏ) ఆమోదించినట్లు గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పాంటోప్రజోల్ సోడియం మాత్రలు యూఎస్పీ 20 ఎంజీ, 40 ఎంజీలలో కలదు. ఇది వైత్ ఫార్మాస్యూటికల్స్ ఎల్ఎల్సీ రిఫరెన్స్ లిస్టెడ్ డ్రగ్ (ఆర్ఎల్డీ), ప్రోటోనిక్స్ డిలేడ్-రిలీజ్ టాబ్లెట్‌లు, 20 ఎంజీ, 40 ఎంజీలో ఉన్నాయి. ఇవి చికిత్సాపరంగా ఉత్తమమైనవి. గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ డిసీజ్ (జీ ఈ ఆర్ డీ) జీర్ణకోశ వాపు చికిత్స కోసం సూచించబడ్డాయి. జీర్ణ కోశ సంబంధిత వ్యాధులు నయమయ్యే అవకాశం, వ్యాధి తీవ్రతను తగ్గించడం కోసం ఈ మాత్రలు ఉపయోగపడనున్నాయి. గ్రాన్యూల్స్ ఇప్పుడు యూఎస్ ఎఫ్ డీ ఏ నుంచి మొత్తం 64 ఏ ఎన్ డీ ఏ ఆమోదాలు పొందినది. (62 తుది, 2 తాత్కాలిక ఆమోదాలు). ఐ క్యూ వీ ఐ ఏ / ఎంఎస్ హెల్త్ మ్యాట్ - 2023 ప్రకారం పేంటాప్రజోల్ మాత్రలకు233 మిలియన్ యూఎస్ డాలర్లు మార్కెట్ ఉందని తెలిపింది.గ్రాన్యూల్స్ **ఇండియా లిమిటెడ్ గురించి..** (బీఎస్ఈ: 532482, ఎన్ఎస్ఈ: గ్రాన్యూల్స్) గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, 1991లో స్థాపించబడింది. హైదరాబాదులో ప్రధాన కార్యాలయం కలదు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ ఔషధ సంస్థ. అత్యుత్తమ సౌకర్యాలు, కార్యాచరణ నైపుణ్యం, నాణ్యత, కస్టమర్ సేవలకు నిబద్ధతతో ఉంది. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐలు), ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియేట్స్ (పీఎఫ్ఐలు), ఫినిష్డ్ డోసేజ్‌లు (ఎఫ్డీలు) నుంచి మొత్తం వాల్యూ చైన్ తయారీలో ఉన్న ప్రపంచంలోని కొన్ని ఔషధ కంపెనీలలో మేము కూడా ఉన్నాం. మా ఉత్పత్తులు భారతదేశం, యూఎస్, యూకే అంతటా కార్యాలయాలతో 80 పైగా దేశాలకు విస్తరించి ఉంది. నియంత్రిత పాక్షిక నియంత్రిత మార్కెట్‌లలోని 300పైగా వినియోగదారులకు పంపిణీ చేయబడుతున్నాయి. కంపెనీకి ఏడు తయారీ కేంద్రాలు ఉండగా వాటిలో ఆరు భారతదేశంలో ఉన్నాయి. యూఎస్ఏలో ఒకటి ఉంది. యూఎస్ ఎఫ్డీఏ,ఈడీక్యూఎం, ఈయూ జీఎంపీ, సీవోఎఫ్ఈపీఆర్ఐఎస్, డబ్ల్యుహెచ్వో జీఎంపీ, టీజీఏ, కే ఎఫ్డీఏ, డీఈఏ, ఎంసీసీ,హలాల్ నుంచి రెగ్యులేటరీ ఆమోదాలను కలిగి ఉంది. **సేఫ్ హార్బర్:** ఈ డాక్యుమెంట్ విడుదల తేదీ నాటికి కంపెనీ కార్యకలాపాలపై సాధారణ నేపథ్య సమాచారాన్ని అందించడమే ఉద్దేశం. ఇక్కడ ఉన్న సమాచారం సాధారణ సమాచార ప్రయోజనాల కోసం, అంచనాల ఆధారంగా ఉంటుంది. పెట్టుబడిదారులు కంపెనీ షేర్లను సబ్‌స్క్రయిబ్ / కొనుగోలు చేయాలనే సిఫార్సుగా పరిగణించరాదు. కంపెనీ ఎటువంటి ప్రాతినిధ్యాన్ని లేదా వారంటీని ఇవ్వదు. ఇక్కడ ఉన్న ఏదైనా సమాచారం న్యాయమైన, లేదా కచ్చితత్వానికి సంబంధించి ఎటువంటి బాధ్యత లేదా బాధ్యతను అంగీకరించదు. ఈ విడుదలలో నిర్దిష్ట 'ఫార్వర్డ్ లుకింగ్ స్టేట్మెంట్' ఉండవచ్చు. ఈ స్టేట్‌మెంట్‌లు అంచనాలపై ఆధారపడి ఉంటాయి, ఇవి రిస్క్‌లు, అనిశ్చితులకు లోబడి ఉంటాయి. ఇవి వాస్తవ ఫలితాలు ప్రకటనలకు భిన్నంగా ఉంటాయి. వాస్తవ ఫలితాలు మా అంచనాలకు భిన్నంగా ఉండడానికి కారణమయ్యే ముఖ్యమైన అంశాలు.. భారతదేశంలోని ఇతర సాధారణ ఆర్థిక, వ్యాపార పరిస్థితులు, మా వ్యూహాన్ని విజయవంతంగా అమలు చేయగల సామర్థ్యం, మా పరిశోధన, అభివృద్ధి ప్రయత్నాలు,వృద్ధి, విస్తరణ ప్రణాళికలు సాంకేతిక మార్పులు, రూపాయి, ఇతర కరెన్సీల విలువ, భారతీయ, అంతర్జాతీయ వడ్డీ రేట్లలో మార్పులు, భారత, ప్రపంచ ఔషధ పరిశ్రమలకు వర్తించే చట్టాలు ల, నిబంధనలలో మార్పు, పెరుగుతున్న పోటీ, భారతదేశంలో లేదా మరేదైనా దేశంలో రాజకీయ పరిస్థితులలో మార్పులు, విదేశీ మార్పులు భారతదేశంలో మార్పిడి నియంత్రణ నిబంధనలు. ఏదైనా ఫార్వర్డ్ లుకింగ్ స్టేట్‌మెంట్‌లను అప్‌డేట్ చేయడానికి లేదా సవరించడానికి కంపెనీకి లేదా దాని డైరెక్టర్‌లకు, అనుబంధ సంస్థలు లేదా ఉద్యోగులకు ఎటువంటి బాధ్యత ఉండదు. పాఠకులు వారి స్వంత తీర్పును ఉపయోగించవచ్చు. ఇక్కడ అందించిన సమాచారం ఆధారంగా ఏదైనా విషయంపై నిర్ణయం తీసుకునే ముందు వారి సొంత గణనలను తయారు చేసుకోవాలని సూచించారు. గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ నుంచి ముందస్తు రాతపూర్వక అనుమతి లేకుండా ఈ విడుదలలో ఏ భాగాన్ని పునరుత్పత్తి, కోట్ లేదా సర్క్యులేట్ చేయకూడదు.

# ప్రారంభమైన ఫార్ములా ఈ సీజన్ 10

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఫార్ములా ఈ -తన సీజన్ 10 ప్రచారాన్ని ఆవిష్కరించింది. జనవరిలో మెక్సికో సిటీలో ప్రారంభమయ్యే తన అతిపెద్ద సీజన్లో మోటార్స్పోర్ట్లో అత్యంత పోటీతత్వ ప్రపంచ ఛాంపియన్షిప్ రిటర్న్లు 'ఇట్స్ ఆన్' అని ప్రకటించింది.డై-హార్డ్ ఫార్ములా ఈ ఫ్యాన్ యాజమాన్యంలోని టోక్యో పురాతన వస్తువుల దుకాణంలో సెట్ చేయబడిన చిత్రంతో ప్రపంచ ప్రచారం ప్రారంభమవుతుందనీ కార్యక్రమ నిర్వాహకులు వెల్లడించారు.టోక్యో వీధుల్లో పోటీ చేసిన మొదటి ఎఫ్ ఐ ఎ ప్రపంచ ఛాంపియన్షిప్గా అవతరించిన ఫార్ములా ఈ యొక్క చారిత్రాత్మక విజయాన్ని ఈ సెట్టింగ్ సంగ్రహిస్తుంది, రౌండ్ 6 వచ్చే ఏడాది మార్చి 30 శనివారం అక్కడ జరుగుతుంది.ఈ నాల్గవ ఉమ్మడి సృజనాత్మక ప్రయత్నం కోసం ఫార్ములా ఈ అన్మామన్ క్రియేటివ్ స్టూడియోతో భాగస్వామ్యం కలిగి ఉంది. షార్ట్ ఫిల్మ్ క్యాంపెయిన్ రోల్-అవుట్ను ప్రారంభించింది, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకానిక్ సిటీ సెంటర్లలో అభిమానులు మరియు కొత్తవారి కోసం రూపొందించబడిన యాక్టివేషన్లను చూస్తుంది. మరియు జనవరి 13, శనివారం నాడు 2024 హాంకూక్ మెక్సికో సిటీ ఇ-ప్రిక్స్తో ప్రారంభమయ్యే ఛాంపియన్షిప్ యొక్క పదవ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది. .చిత్రం యొక్క కథనం హాస్యం మరియు నాటకీయతను మిళితం చేస్తుంది, సీజన్ 9 నుండి అద్భుతమైన హైలైట్లతో పాటు, ఫార్ములా యొక్క డ్రైవర్లు, రేసింగ్ టీమ్లు, తయారీదారులు మరియు వాణిజ్య భాగస్వాములకు ఫార్ములా ఇ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జెఫ్ డాడ్స్ చెప్పారు.

# ఎర్గో ట్రే ఎలక్ట్రిక్ బెడ్‌ను ప్రారంభించిన మాగ్నిఫ్లెక్స్ ఇండియా



హైదరాబాద్; ప్రముఖ మ్యాట్రెస్ బ్రాండ్ గా ప్రసిద్ధి చెందిన మ్యాగ్ని ఫ్లెక్స్ ఇండియా విప్లవాత్మక ఎర్గో ట్రే ఎలక్ట్రిక్ బెడ్ ని గురువారం హైదరాబాద్ నగరంలో ప్రారంభించింది. ఈ మేరకు బంజారాహిల్స్ లోని తాజ్ డెక్కన్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ నిచాని మాట్లాడుతూ.. అధునాతన నిద్ర పరిష్కారాలను అందించడానికి ఈ బ్రాండ్ అంకిత భావాన్ని తెలియజేస్తుందని అన్నారు. రిమోట్ కంట్రోల్ ద్వారా నిర్వహించబడే ఈ విలాసవంతమైన ఆరోగ్య కేంద్రీకృృత బెడ్ వ్యక్తిగతీకరించిన బాడీ సపోర్ట్ ను అందించడానికి రూపొందించబడిన ఎర్గో నామిక్ ప్లేట్లు లను కలిగి ఉంది అని అన్నారు. ఈ ఎలక్ట్రిక్ బెడ్ ను సిల్వర్ బీచ్ వుడ్, దృృఢమైన సర్దుబాటు వేస్తూ రూపొందించబడిందని తెలిపారు. ఈ బెడ్ ను రిమోట్ కంట్రోల్ తో వినియోగదారులు తల పాదాల స్థానాలను సర్దుబాటు చేసుకోవడంతో పాటు తల నొప్పి, వెన్నునొప్పి, గురక యాసిడ్ రీఫ్లక్స్, స్లీప్ అప్నియా, వెరికోస్ పెయిన్స్, పాదాల వావు వంటి సమస్యలను అధిగమించవచ్చునని తెలిపారు. రాష్ట్రంలో పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి, మెరుగైన ఆరోగ్యం కోసం మ్యాగ్ని ఫ్లెక్స్ ఇండియా తన ఉత్పత్తులన్నిటిలో ఈఎంఐ వెసులుబాటును కల్పించినట్లు తెలిపారు.

# విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు శుభాకాంక్షలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పదవీ బాధ్యతలు చేపట్టిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, టూరిజం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు విఎస్ బోసు, టూరిజం కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి, లక్ష్మణ్ తదితరులు సచివాలయంలో పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు బుర్ర వెంకటేశంను విద్యా శాఖలో వినూత్న మార్పులు చేపట్టి, పేద యువకులకు ,విద్యార్థులకు విద్యాసంస్థలు అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దాలని కోరారు.

# కొవిడ్ కేసుల సంఖ్యకు అడ్డుకట్ట వేసేందుకు ఉస్మానియా ఆసుపత్రి ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు : డా. బి. నాగేందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కొవిడ్-19 కేసుల సంఖ్య దేశంలో పెరుగుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా ఉస్మానియా ఆసుపత్రిలో పూర్తి చర్యలు తీసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ తెలిపారు. ఈ సందర్భంగా డా. బి. నాగేందర్ గురువారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఐసోలేషన్ వార్డులు,ఐ.సి.యు.వార్డులను పర్యవేక్షిం చి, కొవిడ్ కేసులకోసం పూర్తి ఏర్పాట్లు చేపడుతున్న ట్లు ఆయన చెప్పారు. తమ ఆసుపత్రికి చికిత్సకోసం వచ్చే ఓ.పి.,ఐ.పి. రోగులకు పూర్తిస్థాయిలో వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు,పనిచేసే సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తపై తగిన చొరవ తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కొవిడ్-19పట్ల ఏవరుకూడ భయపడ వద్దని,అందుకు ప్రాథమిక దశలోనే వైద్య చికిత్సలు పొందాలని,ఏవరికివారు తప్పనిసరిగ్గా నోటికి మాస్కులు ధరించవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఆసుపత్రిలో ముందస్తుగా ఐ.సి.యు. విభాగంలో అన్ని రకాల వైద్య పరికరాలు సమకూర్చుతున్నట్లు,కావల్సిన పరికరాలు మెడికల్ చికిత్సల అవసరాలతోసహా అవసరమైన అన్ని రకాల సౌకర్యాలతో ఐదు పడకల ఐసోలేషన్ సదుపా యంను తాము పూర్తిగా అందుబాటులో ఉంచామన్నారు. వెంటిలేటర్ల లభ్యత,ఆక్సిజన్ సరఫరా,తగినంతమేరకు ఆర్టీపిసీర్ కిట్లు,మందులు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మాస్కుల వాడకం,చేతుల పరిశుభ్రత చర్యలు,సామాజీక దూరం మొదలైన జాగ్రత్తలను ఖచ్చితంగా పాటించడంకోసం సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండేలా పర్యవేక్షణ కొనసాగిస్తార న్నారు. కొవిడ్-19 వ్యాప్తిని అరికట్టడానికి రోగులందరు ఆసుపత్రిలో ఉన్నప్పుడు వారి నివాసాల్లో ఉన్నప్పుడుకూడ ముందు జాగ్రత్త చర్యలను పాటించేలా అవగాహన కల్పిస్తామన్నారు. ఉస్మానియా ఆసుపత్రిలో కొవిడ్ కేసులువస్తే, వారికి అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు తమ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది,వైద్య పరికరాలను అందుబాటులో ఉన్నాయని,కొవిడ్ వ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,సామాజీక దూరాన్ని,నోటికి తప్పని సరిగ్గా మాస్కను ధరించాలని డా. బి. నాగేందర్ కోరారు.

## దివంగత నీలా శంకరయ్య రాజేశ్వర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన కుమారుడు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.జె.పి. సీనియర్ నేత,స్వర్గీయ నీలా శంకరయ్య రాజేశ్వర్‌రావు మొదటి వర్ధంతి కార్యక్రమం జాంబాగ్‌లోని వి.వి. ఫంక్షన్‌హాల్‌లో ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నీలా శంకరయ్య రాజేశ్వర్‌రావు చిత్రపటానికి ప్రత్యేకంగా ఆయన కుమారుడు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు,కోడలు కిరణ్,కోడుకు ఎన్.ఆర్.భరత్‌కుమార్‌లు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిరణ్, ఎన్.ఆర్.భరత్‌కుమార్,కావరి,వాణిశ్రీ,రమేష్, నీలేష్,దౌన్ష్,దీక్షా,ఆరాదయా తదితరులు పాల్గొన్నారు.



## సీతారాంబాగ్‌లో ధనుర్మాస వ్రత పూజల్లో పాల్గొన్న సంఘ సేవకుడు రిధేష్ జాగిర్దార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ధనుర్మాసంను పురస్కరించుకుని సీతారాంబాగ్‌లోని శ్రీజగన్నాథ మఠ్‌లో శ్రీ జగన్నాథ్ ధనుర్‌మాస్ ఉత్సవ పూజా సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘ సేవకుడు రిధేష్ జాగిర్దార్, ఆశోక్‌కుమార్ బంగ్,గోపికిషన్ బంగ్,భరత్ భట్,కళావతి జాబు,హేమలత శర్మ,నిర్మల్ భాంగ్డియాలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరందరిని శ్రీత్రిదండి శ్రీనివాస్ వ్రతథర్ నారాయణ రామానుచార్యా స్వామి ,అచ్యుత్ రామానుజాచార్యలు ప్రత్యేకంగా వారికి తీర్థ,ప్రసాదాలను అందజేసి ఘనంగా సత్కరించారు.

## కబ్జాలపై అధికారుల ఉక్కుపాదం



హయత్ నగర్, మేజర్ న్యూస్: కబ్జాలపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రోడ్డును కూడా కబ్జాచేసి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఇటీవల అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన అధికారులు గురువారం కబ్జా గురైన పలు కాలనీలకు వెళ్లే లింకు రోడ్డుపై నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. జీహెచ్ ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు, ఏసీపీ పావని సిబ్బందితో కాలనీ వాసుల సమక్షంలో జేసీబీతో కూల్చివేతలు జరిపారు. మన్సూరాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి చొరవతో కబ్జా గురైన రోడ్డును పునరుద్ధరించడంతో ఆయా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: టమాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్ నగర్ డివిజన్‌లో ఉన్న పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వడంతో సనత్ నగర్ డివిజన్ లోని నాగరాజేశ్వరి నగర్ కాలనీ, కైలాష్ నగర్ నుంచి స్వామి టాకీస్ వరకు వీడిసిసి రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా తెలంగాణలో అభివృద్ధి పనులు జరుగుతూనే ఉంటాయని మరి ముఖ్యంగా సనత్ నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభివృద్ధి కార్యక్రమాలను జరిపించడంలో ముందు ఉంటారని ఆయనకు మేము ఇప్పుడు రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి సుభాష్ నగర్ కైలాస నగర్ ప్రెసిడెంట్ బోగి బాల్ రాజ్ సూపర్‌వైజర్ అన్వర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓం ప్రకాష్ శర్మ ఎస్పి చక్రవర్తి ఓమర్ గణేష్ మహిళలు మహిళలు పుష్పలత పద్మ సరిత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్లోని అయ్యప్ప కాలనీలో గురువారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ పనులు వీలైనంత త్వరగా పూర్తిచేయాలని, సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ మరియు ఎస్బీ మేనేజర్ రాజు, కాలనీ అధ్యక్షుడు సుదం కేశవులు, కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కృష్ణ, కోశాధికారి భీమయ్య, కాలనీ వాసులు శ్రీనివాస్, విజయ్ కుమార్, భవాని శంకర్, జంగా రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ మరియు ఎస్బీ సూపెర్వైసోర్ బాలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలి

### - హయత్ నగర్ సీఐ వెంకటేశ్వర్లు



హయత్ నగర్, మేజర్ న్యూస్: పెండింగ్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకునేం దుకు న్యాయ సేవా సంస్థ ఆధ్వర్ంయలో 23, 30 తేదీల్లో జాతీయ లోక్ అదాలత్ను ఏర్పాటు చేస్తున్నట్లు హయత్ నగర్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కక్షిదారులు ఈ నెల 23వ తేదీన హయత్ నగర్ బొమ్మిడి నాగిరెడ్డి గార్డెన్స్, 30న హయత్ నగర్ కోర్టు ఆవరణలో ఏర్పటు చేయనున్న లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మానవత్వం చాటుకున్న పోలీసులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: తీవ్ర చలిలో ఇబ్బందులు పడుతూ రోడ్డుపక్కన ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధుడిని ఎల్బీనగర్ పోలీసులు చేరదీసి మానవత్వం చాటుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన చక్రవర్తి గౌడ్ అనే వృద్ధుడు చింతలకుంట చెక్ పోస్ట్ నుంచి మన్సూరాబాద్ పెద్ద చెరువు వైపు వెళ్లే దారిలో సీసీ రోడ్డుపై రెండు రోజులుగా ఉంటున్నాడు. ఓ దుప్పటి కప్పుకొని దారిలో వచ్చి వెళ్లేవారు ఏదైనా ఇస్తే తింటూ అక్కడే రోడ్డుపై పడుకుంటున్నాడు. గురువారం ఉదయం స్థానికులు ఎల్బీనగర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తక్షణమే స్పందించిన వారు ఆ ప్రదేశానికి చేరుకుని వృద్ధుడికి ఆహారంపెట్టి కడుపునింపారు. అనంతరం ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ సీఐ అంజిరెడ్డి ఆదేశాలతో అబ్దుల్లాపూర్మెట్ పరిధిలోని ఆలేటి ఆశ్రమానికి హెడ్ కానిస్టేబుల్ కె.గణేశ్, కానిస్టేబుల్ రెడ్యా నాయక్, హోంగార్డులు నరేందర్ నాయక్, భావు సింగ్ తరలించారు. అక్కడి వారితో మాట్లాడి ఆవాసం కల్పించారు. వృద్ధుడి పట్ల స్పందించిన విధానంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# శేరిలింగంపల్లి డివిజన్‌లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

## విద్యుత్ అధికారులతో కార్పొరేటర్ రాగం సమీక్ష సమావేశం





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లో విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అధికారులకు సూచించారు.గురువారం ఆయన నల్లగండ్ల విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల బస్తీలలో వేసిన సీసీ రోడ్డులో విద్యుత్ స్తంబాలు ఇబ్బందికరంగా ఉన్నాయని వాటిని తొలగించి మరోచోట ఏర్పాటు చేయాలనీ అన్నారు.అదేవిధంగా డివిజన్ పరిధిలోని గోపి నగర్, నెహ్రూనగర్, ఆదర్శ్ నగర్, ప్రశాంతి నగర్, బావు నగర్ తదితర కాలనీలలో, బస్తీల్లో శిథిలావస్థకు చేరుకున్న స్తంభాలను తొలగించి వాటి స్థానంలో నూతన కరెంట్ పోల్స్ ను ఏర్పాటు చేయాలని, కొన్ని చోట్ల ప్రమాదకరంగా ఇంటిపై నుండి వెళ్లిన విద్యుత్ వైర్లను తొలగించి ప్రత్నమయ మార్గం చూడాలని అన్నారు.రోడ్లపై ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించి వేరేచోట ఏర్పాటు చేయాలనీ అన్నారు. అనంతరం కాలనీలలో అధికారులతో కలిసి పర్యటించారు.ఈ కార్యక్రమం లో ఎలక్ట్రికల్ డీఈ గోపాల్ కృష్ణ, ఏడీ రాంబాబు, ఏఈ వెంకట నారాయణ రెడ్డి, సబ్ ఇంజనీర్ కిషోర్, లైన్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, గోపినగర్ బస్తీ ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్, ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, లక్ష్మి నాయుడు, దాసోజు శ్రీనివాస్, నెహ్రూ నగర్ బస్తీ ప్రెసిడెంట్ గఫర్, సత్యనారాయణ,పిల్లి యాదగిరి, అశోక్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్ రాథోడ్, ప్రభాకర్, మూర్తి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలోనే ప్రభుత్వ పథకాల అమలు చేస్తాము : కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: సనత్ నగర్ నియోజకవర్గంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ అధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు ప్రకటించారు. ఈ మేరకు డాక్టర్ కోట నీలిమ గారిని గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీనీ అధికారంలో తీసుకు వచ్చేందుకు కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి కార్యకర్త కృషి చేయడం వల్లే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వివరించారు. అదే స్థాయిలో రెట్టింపు పనిచేసి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షులు.. చిరంజీవి, నరేష్, మల్లికార్జున్, అమనుల్లా ఖాన్, కృష్ణ కుమార్ మాట్లాడుతూ.. . ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందే విధంగా చూసే బాధ్యత మనపై ఉందని అన్నారు. డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో అర్హులకు ప్రభుత్వ పథకంను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వివిధ డివిజన్‌లో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందిగా ఉన్న బార్, వైన్స్‌ను తొలగించాలి

## - హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రజలకు, మహిళలకు ఇబ్బంది కలిస్తూ ఏర్పాటు చేసిన బార్, వైన్స్ను వెంటనే తొలగించాలని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. గురువారం హయత్ నగర్ డివిజన్ లోని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న వీరభద్ర కాలనీకీ నాలుగు ప్రధాన రోడ్ మార్గాలు ఉండగా, ప్రతి మార్గం లోనూ వైన్స్, బార్ ఉండడం తో కాలనీ వాసులకు ఇబ్బందికరంగా మారిందని తెలపడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి కాలనీ వాసులకి మద్దతుగా బీజేపీ నాయకులతో కలిసి బార్ ఎదుట బైఠాయించి ధర్నా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరభద్ర కాలనీకి నాలుగు ప్రధాన రోడ్డు మార్గాలు ఉండగా, ప్రతి రోడ్డు మార్గంలో వైన్స్, బార్ ఉండడంతో కాలనీ వాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాత్రవేళలా మహిళలు, చిన్నపిల్లలు ఇండ్లకు వెళ్లడానికి భయపడుతున్నారని, కాలనీకి ఆనుకుని బార్లు, వైన్స్ లు ఉండడం తో కాలనీ విధుల్లో, ఎక్కడపడితే అక్కడ తాగి మందు సీసాలు, మూత్ర విసర్జన చేస్తున్నారన్నారు. ఫూటుగా తాగి గొడవలు, నానా హంగామా చేస్తున్న ఘటనలు కూడా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఇక్కడ కేవలం మద్యం సేవించడమే కాకుండా మత్తు పదార్థాలు కూడా తీసుకుంటున్నారని ఆరోపించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి హాస్పిటల్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న బార్ లైసెన్స్ వెంటనే రద్దు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు అజయ్, స్వామి గౌడ్, విజయ్ కుమార్, శ్రీధర్, బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేశ్, డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు ఎర్రవెల్లి సత్యనారాయణ, గంగాని శ్రీను, వస్పురి వెంకటేష్, జనార్దన్, శ్రీధర్, మధు, బాలు నాయక్, శంకర్ నాయక్, అరుణ్, డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు ఎర్ర ప్రేమ్, ఇతర నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

## గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః గోల్నాక డివిజన్ కమలా నగర్ లోని మూసీ బఫర్ జోన్ లో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వానికి, రెవెన్యూ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు . గురువారం శంకర్ నగర్ లోని క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ బఫర్ జోన్ కబ్జాలకు యత్నిస్తే ఎంతటి వారైనా ఊరుకునే లేదని హెచ్చరించారు. బఫర్ జోన్ లో గుడి కడుతున్నామంటూ అక్కడి కొందరు మూడు ఎకరాల స్థలంలోని చెట్లను నరికి, మట్టిపోసి చదును చేయాలని చూస్తున్నారని ఆమె ఆరోపించారు. గతంలో కూడా ఈ స్థలాన్ని కబ్జాదారులు కబ్జా చేయడానికి యత్నిస్తే అడ్డుకున్నామని ఆమె గుర్తు చేశారు. రెండు రోజుల క్రితం రాత్రపూట కబ్జాదారులు తిరిగి రెచ్చిపోయి రాత్రికి రాత్రి స్థలంలో చెట్లను నరికి వేయించారని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి బఫర్ జోన్ లోని స్థలాన్ని రక్షించాలని,అక్కడ రెండెకరాలలో స్థలంలో పార్కును, స్థలంలో ఎకరంలో మినీ ఫంక్షన్ హాల్ ను అభివృద్ధి చేయాలని కార్పొరేటర్ కోరారు.

# అభ్యసన ఆవశ్యకత విద్య విలువలు అంశంపై విద్యార్థులకు చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం




ఎల్ బి నగర్ మేజర్ న్యూస్: ఈ రోజు స్థానిక సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ.అభ్యాస్ అకాడమీ తమ అనుబంధ పాఠశాల విద్యార్థుల కోసం అభ్యసన ఆవశ్యకత విద్యా విలువలు అనే అంశంపై ప్రవచన చక్రవర్తి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి చే ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమ నిర్వాహకులు సీఈఓ డాక్టర్ భువనగిరి ఫణి పవన్ మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళ్తున్నటువంటి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే విధంగా మరియు రానున్న కాలంలో జ్ఞానవంతమైన సంస్కారవంతమైన పౌరులుగా తీర్చిదిద్దాలి అనే సంకల్పంతో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరావు గారి ప్రవచనం ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఈ అభ్యాస్ అకాడమీ అనుబంధ పాఠశాలల నుండి 5200 మంది పదో తరగతి విద్యార్థులు హాజరయ్యారు.శ్రీ చాగంటి కోటేశ్వరరావు గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహనీయుల యొక్క జీవిత చరిత్రలను చదవాలని శారీరక క్రమశిక్షణ మానసిక క్రమశిక్షణ అని పాటించాలని సూచించారు.మోక్షగుండం విశ్వేశ్వరయ్య సర్దార్ కాటన్ అబ్దుల్ కలాం గారు మేడం క్యూరీ గారు మరియు భారతరత్న ఎమ్మెస్ సుబ్బలక్ష్మి గారి జీవిత చరిత్రలు విద్యార్థులకు స్ఫూర్తి మంత్రం అని అన్నారు.విద్యార్థులు పుస్తకాలు చదవడానికి అలవాటుగా మార్చుకోవాలని తమ తమ సంస్కృతి సాంప్రదాయాల యందు గొప్ప అభిమానంతో ఉండి వాటిని వేటి కంటే కూడా తక్కువగా భావించరాదని ఈ విద్యార్థుల నుంచే కొత్త భారతదేశం ఏర్పడాలని కాంక్షించారుగొప్ప గొప్ప వ్యక్తులు ఎక్కడో ఉండరని మనమధ్యలోనే ఉంటారని శాంతా బయోటెక్ వరప్రసాద్ రెడ్డి గారు అందుకు గొప్ప ఉదాహరణ అని వారి జీవితాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి ఈ. ఆభ్యా అకాడమీకి అభినందనలు తెలిపారు..కార్యక్రమానికి పద్మభూషణ్ శ్రీ వరప్రసాద్ రెడ్డి గారు మరియు అనేకమంది విద్యావేత్తలు పాల్గొన్నారు.



# కేంద్ర మాజీ మంత్రి సర్వేకు పిసిసి నా? మంత్రి పదవా?

- సోనియాను కలిసిన కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ
- మాదిగ సామాజిక వర్గం నుండి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన నేత
- గద్దర్ కూతురు వెన్నెల కోసం ఎమ్మెల్యే టికెట్ త్యాగం?
- జనరల్ సీట్ లో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన దళిత నేత
- అసెంబ్లీలో హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం లేకపోవడంతో సీనియర్ నేత సర్వేకు ఎమ్మెల్సీగా అవకాశం?
- రేవంత్ టీమ్‌లో మంత్రిగా ఇస్తే రేవంత్‌కు మరింత బలం చేకూరి అవకాశం?
- దళిత(మాదిగ సామాజిక వర్గం) నేతకు పిసిసి కట్టబెడతారా?



హైదరాబాద్, మేజర్ న్యూస్: కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణకు పిసిసి అధ్యక్ష పదవి కట్ట పెడతారా? ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి మంత్రి పదవి ఇస్తావా అన్న ఊహగానాలు ఢిల్లీ స్థాయిలో కొనసాగుతున్నాయి. తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో కంటోన్మెంట్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధిష్టానం వ్యూహాల్లో భాగంగా ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల కోసం ఎమ్మెల్యే టికెట్ ను త్యాగం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన సర్వే సత్యనారాయణ ఏఐసీసీ అగ్ర నేత సోనియాగాంధీని కలిశారు. జనరల్ సీట్లో సైతం పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన సర్వే సత్యనారాయణ కేంద్ర మంత్రిగా పనిచేశారు. మంత్రిగా అటు అధిష్టానం ఇటు ప్రజల మెప్పు పొందిన సర్వే సత్యనారాయణ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అది స్థానాన్ని ఒప్పించిన ప్రత్యేకత ఆయనకు ఉంది. ఏఐసిసి అగ్ర నేతలకు దగ్గరగా ఉండే సర్వే సత్యనారాయణ కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవంతో పాటు హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, తెలుగు భాషల్లో ప్రావీణ్యం ఉంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీనియర్ కాంగ్రెస్ నేత సర్వే సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోవడంతో మౌనంగా ఉన్నప్పటికీ అధిష్టానంతో టచ్ లో ఉన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ పార్టీ అధిష్టానం తో టచ్ లో ఉండడంతోపాటు ఆయనను పిలిచి రాష్ట్ర రాజకీయాలపై చర్చించినట్లు సమాచారం. ఇందులో భాగంగా సీనియర్ కాంగ్రెస్ నేత సర్వే సత్యనారాయణ ఢిల్లీ వెళ్లి ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ తోపాటు ఇతర నేతలను కలిసి రాష్ట్ర రాజకీయాలపై చర్చలు చెప్పినట్లు సమాచారం. తెలంగాణ ముఖ్యమంత్రి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన సమయంలోనే కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ ఢిల్లీ వెళ్లడంతో సర్వత్ర రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. త్వరలోనే పార్లమెంట్ ఎన్నికలు ఉండడం దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజిగిరి నుండి ప్రాతినిధ్యం వహించిన సర్వే సత్యనారాయణ ఢిల్లీకి వెళ్లి తెలంగాణ రాష్ట్రం నుండి సోనియా గాంధీ పోటీ చేయాలన్న చర్చ జరుగుతున్న తరుణంలో సర్వే ఢిల్లీ టూర్ ప్రాధాన్యత సంతరించుకున్నట్లు తెలుస్తోంది. అనుభవం గడించిన నేతగా సర్వే సత్యనారాయణ ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్గిరి నుండి సోనియా గాంధీ పోటీ చేస్తారా? లేదా సర్వే సత్యనారాయణ తాజా రాజకీయాల నేపథ్యంలో హైదరాబాద్ కోట నుండి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి మంత్రి పదవి ఇస్తారా అన్న చర్చ సైతం జరుగుతుంది. ఒకవేళ కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి పదవి గనక ఇస్తే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి మరింత బలం చేకూరుతుందని మేధావి వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఎమ్మెల్యేగా ఎంపీగా కేంద్రమంత్రిగా ఎంతో అనుభవం ఉన్న సర్వే సత్యనారాయణకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమిస్తారా అన్న చర్చ సైతం జరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టమై రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొంది తన ప్రతిష్టను నిలబెట్టి పూర్వ వైభవాన్ని సంతరించుకునేలా చేయాలంటే కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ లాంటి సీనియర్ నేత అనుభవం, సలహాలు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు దోహదపడతాయని మేధావులు చెబుతున్నారు. అసలు భవిష్యత్తు లో ఏం జరుగుతుందో తెలియాలంటే మరికొద్ది రోజులు ఆడాల్సిందే.

# ఇంటి పన్ను రెంటల్ ఆధారంగా విధించాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో 2019 జూన్ ముందు నిర్మించబడి ఉన్న ఇండ్లకి ఎలాంటి కారణం లేకుండా రెండింతలు ప్రాపర్టీ టాక్స్ పెంచిన మున్సిపల్ అధికారులు, తగ్గించకుండానే మరొకసారి 12 శాతం ప్రాపర్టీ టాక్స్ భూ విలువ ఆధారంగా విధించె ప్రయత్నాలు మానుకోవాలని జిహెచ్ఎంసి లాగా ఇంటి పన్ను రెంటల్ ఆధారంగా విధించాలని అదేవిధంగా గతం సంవత్సరం పెంచిన పన్నులు తగ్గించాలని బిజెపి ఆందోళన సందర్భంగా సవరిస్తామని హామీ ఇచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే పెంచిన పన్నులు తగ్గించాలని గురువారం బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ కి ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం నూతన భవనాలు ప్రాపర్టీ అసెస్మెంట్ కోసం అప్లై చేసుకుంటే వారికి మాత్రమే నూతన మున్సిపల్ చట్టం ప్రకారం ఆస్తి పన్ను అండర్ సెక్షన్ 82 టూ 105 2 టూ 105 వరకు స్పష్టంగా ఉన్నది. కానీ నిజాంపేట కార్పొరేషన్లో ఇప్పటివరకుకు ఒకే ఆస్తిపన్ను విధానం లేకపోవడం కాకుండా, ఇప్పటి కూడా పంచాయతీరాజ్ చట్టం-2014 ప్రకారం పన్నులు వసూలు చేయడం, కార్పొరేషన్ ఏర్పడి మూడు సంవత్సరాలైనా శాస్త్రీయమైన ఆస్తి పన్ను విధానం ఖరారు చేయకపోవడం గత బిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం కనిపిస్తుంది. మున్సిపల్ కార్పొరేషన్తో సంబంధం లేకుండా పాత అపార్ట్మెంట్లో 3,4,5 అంతస్తుల ప్లాట్లకి అనధికారిక, అనుమతి లేదని అంటూ గతంలో విధించిన ఆస్తి పన్ను కన్నా రెండింతలు ఆన్లైన్లో పెంచి, కనీసం కౌన్సిల్లో తీర్మానం చేయకుండా ప్రజల దగ్గర నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. తెలంగాణ మున్సిపల్ చట్టం- 2019 ప్రకారం సెక్షన్ 105 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్టేట్ ప్రాపర్టీ టాక్స్ బోర్డ్ ని ఏర్పాటు చేయులి. కానీ ప్రాపర్టీ టాక్స్ బోర్డు ఇప్పటివరకు నియమించకపోవడం కాకుండా నూతన మున్సిపాలిటీలు/ కార్పొరేషన్లన్నీ శాస్త్రీయమైన ఒకే ఆస్తిపన్నుని తీర్మానంగా తీసుకొచ్చిన పరిస్థితి లేదు. నిజాంపేట్ కార్పొరేషన్ 12 శాతం పన్ను తీర్మానం (సెక్షన్-93) చేసిన అదే లోపం ఇష్టంగానే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, సిడిఎంఏ తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 స్పూర్తికి విరుద్ధంగా స్థానిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు అభిప్రాయాలను పట్టించుకోకుండా ఆస్తి పన్నులను రెండింతలు చేయడం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ దీనిపై ఎలాంటి తీర్మానం చేయకపోవడం ప్రభుత్వం పన్నుల ద్వారా ప్రజలను దోచుకోవడానికి స్థానిక అధికార పార్టీ తెరాస కౌన్సిల్ మద్దతిస్తున్నట్టుగానే భావిస్తున్నాం. ఈ పై అన్ని సమస్యలపై బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయం ముందు మార్చి నెలలో ధర్నా చేయడం మూలంగా అక్టోబర్ 2023 లో నిజాంపేట్ కార్పొరేషన్ లో తెలంగాణ మున్సిపల్ చట్టం-2019 స్పూర్తికి విరుద్ధంగా స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్లో తీర్మానం లేకుండా ఆస్తి పన్నును రెండింతలు చేసి, వసూలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిజాంపేట్ కార్పొరేషన్ తగ్గించకుండా, ప్రస్తుతం ఉన్న ప్రాపర్టీ భూమి విలువపై 12 శాతం ప్రాపర్టీ టాక్స్ పెంచుతూ తీర్మానం చేసి కలెక్టర్ పంపడానికి తక్షణమే రద్దు చేసుకోవాలని, గతంలో పెంచిన రెండింతల ప్రాపర్టీ టాక్స్ తక్షణమే మార్చాలని, పై అన్ని విషయాలపై నిజాంపేట కార్పొరేషన్ కౌన్సిల్ తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వం పంపించాలని లేనియెడల జనవరి ఆరో తారీకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, సోషల్ మీడియా కో కన్వీనర్ సురేష్, ఓబిసి మోర్చా అధ్యక్షులు మదన్, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, విసి మోచన్ జనరల్ సెక్రెటరీ ముఖేష్, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్లేపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ.లో ఈనెల 23వ తేదీన ఉద్యోగ అవకాశల కోసం ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,కార్మిక,ఉపాధి, శిక్షణ,కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ తరపున తెలంగాణ ఓవ రసీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో ఉద్యోగ నియామకాలను సులభతరం చేసేందుకు ఈనెల 23వ తేదిన మల్లేపల్లిలోని ప్రభుత్వ ఐ.టి.ఐ.లోని టోమ్‌కామ్ ప్రాంగణంలో ఏన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను,వర్క్ షాపులను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. జపాన్,జర్మనీ,అండ్ యు.ఏ.ఈ.వంటి ఆనేక అభివృద్ధి చెందిన దేశాల్లో అర్హత కలిగిన నర్సులు,ఇతర నాన్ హెల్త్‌కేర్ వర్కర్లకు పెద్ద డిమాండ్ ఉందని ఆయన చెప్పారు. టామ్‌కామ్ దేశంలోని నిర్దిష్ట నర్సింగ్,సంబంధిత ఉద్యోగ అవకాశాల గుర్తించి సమాచారాన్ని అందించడానికి తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఏన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను వర్క్ షాప్‌లను నిర్వహిస్తుందన్నారు. ఖాళీలకోసం అభ్యర్థులను ఏంపిక చేయడానికి టామ్‌కామ్ 23,డిసెంబరు తేదిన విజయనగర్‌కాలనీలోని ప్రభుత్వ మల్లేపల్లి ఐ.టి.ఐ.వద్ద ఏన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తుందన్నారు. తాజాగా బిఏస్సీ 22-30 సంవత్సరాల వయస్సుగల నర్సింగ్,జిఎన్‌ఎం/ఏఎన్‌ఎం డిప్లోమా హోల్డర్లు జపాన్‌లో నర్సింగ్ ఉద్యోగ అవకాశాలకోసం దరఖాస్తు చేసుకోవచ్చు,విజయవంతంగా స్థానం పొందిన అభ్యర్థులు నెలకు రూ. 1.5నుంచి రూ. 1.8లక్షలు పొందుతారన్నారు. జర్మనీలో నర్సింగ్ అప్రెంటీస్‌షిప్ ప్రొగ్రామ్‌కోసం ఇంటర్మీడియేట్‌లో 60శాతం లేదా అంతకంటే ఏక్కువ మార్కులు సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. జర్మనీలో విజయవంతమైన ప్లేస్‌మెంట్ ద్వారా అభ్యర్థులు నెలకు ఐఎన్‌ఆర్ రూ.1లక్ష స్టయిఫండ్ పొందుతారని,ఏలక్ట్రిషియన్,ఏ.సి. టెక్నిషియ్,పెయింటర్,ప్లంబర్, కార్పెంటర్ రంగాల్లో సంబంధిత 2 సంవత్సరాల అనుభవం ఉన్న 18-45 సంవత్సరాల వయస్సుగల ఎస్.ఎస్.సి.,ఇంటర్మీడియేట్,ఐ.టి.ఐ. అభ్యర్థులు యు.ఏ.ఈ. ఉద్యోగ అవకాశాలకోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. జపనీస్ అండ్ జర్మన్ భాషలపై రెసిడెన్షియల్ శిక్షణ,జపాన్ అండ్ జర్మనీలో పనిచేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు ఏంపికైన అభ్యర్థులకు తర్వాత హైదరాబాద్‌లో అందించబడతాయని,మరిన్ని వివరాలకోసం దయచేసి తమ వెబ్‌సైట్‌ను సందర్శించాలని,ఫోన్ 8247838789, 891047600,9573945684ను సంప్రదించాలన్నారు.

# ఎండోమెంట్ పరిధిలోకి తీసుకోవడంపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదు

## - వేముల యాదయ్య



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ ఫేజ్ -2 బస్తీలో ఉన్న అమ్మవారి దేవాలయాన్ని దేవాదాయ శాఖకు అప్పగించడంపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదని బస్తీ వ్యవస్థాపక అధ్యక్ష్యులు, ఆలయ ట్రస్ట్ అధ్యక్ష్యులు వేముల యాదయ్య, ట్రస్ట్ సభ్యులు స్పష్టం చేశారు. పత్రికల్లో వచ్చిన కథనంపై దేవాలయ ట్రస్ట్ సభ్యులు విలేకురుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1990లో నిర్మించి హిందు సాంప్రదాయాన్ని అనుసరిస్తు తమ సొంత డబ్బులు కొంత దాతల సహాయంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నాము. దేవాలయం స్థలాన్ని పరిరక్షించాలన్న తలంపుతో 2018లోనే దేవాదాయ శాఖకు లేక రాయడం జరిగింది సంబంధిత అధికారులు వచ్చి పరిశీలించిన సమయంలో ఆలయముకు సంబంధించిన పూర్తి వివరాలు వారి ముందు ఉంచాము తగిన ఆదాయం లేని కారణంగా దేవాదాయ శాఖ స్వీకరించలేదని తెలిపారు. నేటికి పారదర్శకంగా ఉంటు దాతల వివరాలు, అభివృద్ధి కార్యక్రమాలను అధికారుల దృష్టికి తీసుకవెల్తునాము. బస్తీ వాసులను తప్పుదోవ పట్టిస్తు ఎమ్మేల్యే మాగంటి గోపీనాథ్ ఇప్పుడు ఈ విషయం వెలుగులోకి తీసుకరావడం మా అందరికి ఆవేదనను కల్గిస్తుందని వాపోయారు. బస్తీలో కమ్యూనిటీ నిర్మాణానికి మంజురు అయిన నిధులను ఎక్కడికి మళ్ళించారో సమాదానం చెప్పాలని డిమాండ్ చేస్తు ఈ విషయంపై మా వద్ద పూర్తి ఆదారాలు ఉన్నాయని తెలిపారు. బస్తీలో సివరేజ్, వాటర్ తదితర మౌలిక సదుపాయాల సమస్యలు ఎన్నో ఉన్నాయి వాటిపై చర్చకు సిద్ధంగా ఉన్నాము, పీజేఆర్ ఎమ్మేల్యే గా ఉన్న కాలంలో అభివృద్ధి జరిగింది, ఇప్పుడు కాంగ్రేస్ ప్రభుత్వంలో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు కాశి విష్వనాథ్, నాగయ్య, వెంకటేష్ గౌడ్, వేముల వెంకటేష్ , బస్తీ నాయకులు రామారావ్, ఆదినారాయణ, లింగయ్య, సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శివానంద ఎమినెంట్ సిటిజెన్ అవార్డు ప్రదానం

## సైద్ధాంతిక వేత్త, విశిష్ట అధ్యాపకులు డాక్టర్ ముతుకుమల్లి విద్యాసాగర్
## పద్మ విభూషణ్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి






హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత దేశం గర్వించదగ్గ ఇద్దరు మహోన్నత వ్యక్తులను శివానంద ఎమినెంట్ సిటిజెన్ అవార్డు తో ఘనంగా సత్కరించింది సనాతన ధర్మ చారిటబుల్ ట్రస్టు. సికింద్రాబాద్ టివోలి గార్డెన్స్ లో జరిగిన ఈ కార్యక్రమానికి సుప్రీమ్ కోర్టు విశ్రాంత న్యాయ మూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశ విదేశాల్లో ఎంతో పేరు గడించి ఎన్నో అవార్డులు, సత్కారాలు సన్మానాలు పొందిన ప్రముఖ సైద్ధాంతిక వేత్త, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో విశిష్ట అధ్యాపకులు డా.ముతుకుమల్లి విద్యాసాగర్, వైద్య రంగంలో ఎనలేని కీర్తి గడించి, తన ఆధునిక వైద్యం ద్వారా ఎంతో మందికి తీవ్రమైన గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి ఉపశమనం కల్పింస్తున్న సుప్రసిద్ధ వైద్యుల గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ పద్మభూషణ్ డా. డి.నాగేశ్వర రెడ్డి. వీరిరువురికి ముఖ్య అతిథి చే శివానంద ఎమినెంట్ సిటిజెన్ అవార్డు, నగదు పారితోషికం, జ్ఞాపిక, ప్రశంసాపత్రం బహూకరించి ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీతలు తమ స్పందన తెలియచేస్తూ తమ తమ వృాఎత్తిలోని అనుభవాలను, సాధించిన ఘన విజయాలను,ఆశక్తికర సంఘటనలను సభికులతో పంచుకున్నారు. శివానంద మూర్తి ఆశీస్సులతో లభించిన ఈ అవార్డు తమకు ఎంతో విలువైనదని తెలియచేశారు. ముఖ్య అతిథి జస్టిస్ రామాసుబ్రమణియన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఇటువంటి మహోన్నత వ్యక్తులను సన్మానించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పూజ్య సద్గురువు శివానంద మూర్తి ఆదేశాలను ఆశయాలను ఎన్నో ఏళ్లుగా క్రమము తప్పక నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులను అభినందించారు. అనంతరం సనాతన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రాజ్ కందుకూరి ముప్పై సంవత్సరాల క్రితం తన తండ్రి పూజ్య శ్రీ సద్గురు శివానందమూర్తి ఆదేశాలతో ఏర్పాటు చేసిన ఈ ట్రస్టు చేస్తున్న కార్యక్రమాలను,భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక లను వివరించారు..ఇప్పటి వరకు ఈ అవార్డును దేశంలోని వివిధ రంగాలకు చెందిన 126 మహోన్నత వ్యక్తులను సన్మానించడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యమానికి ఆరంభంలో చెన్నై కి చెందిన సంగీత కారులు రామనాథ కుమారి శ్రేయా రామనాథ బృాఎందం చేసిన' భావ సంగీత విభావరి' అందర్నీ అలరించింది. ఎల్.వి.సుబ్రహ్మణ్యం తన తండ్రి జ్ఞాపకార్థం పేరున స్థాపించిన ఎల్.వి.ఎస్.అర్.కే అవార్డును నగదు రూపంలో నేటి అవార్డు గ్రహీతలకు కూడా ఆయన అందిచి గౌరవించారు. ఇది ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఆయన చేసే సత్కారం. అనంతరం ఎల్.వి.ఎస్.వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్.వి. సుబ్రహ్మణ్యంవిశ్రాంత ఐ.ఏ.ఎస్.మరో విశ్రాంత ఐ.ఏ.ఎస్.అధికారి జే.ఎస్.వి ప్రసాద్, చివుకుల మురళీ కృాఎష్ణ, గోపాల్ రెడ్డి, ఆనంద్ కందుకూరి గురువు కుటుంబ సభ్యులు, బంధువులు భక్తులు, ఐ ఫోకస్ నిర్వాహకులు, సుపథా ఫౌండేషన్ సభ్యులు ఇంకా జంటనగరాల నుండి అనేక మంది గురువు శిష్యులు పాల్గొన్నారు.

## మణికొండలో త్వరలో బావర్చి హెటల్ ప్రారంభం...



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21)ః మణికొండ మున్సిపల్‌లోని నూతనంగా ఏర్పాటుచేసిన బావర్చి హోటల్ ఈనెల 23వ తేదిన ప్రారంభిస్తుండడంతో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డిని నిర్వాహకులు మన్సిపల్ కౌన్సిలర్ పత్తి ప్రవీణ్ ఆహ్వానించారు.

## రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి

### - బీజేపీ పార్లమెంట్ ఇంచార్జి జనార్ధన్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 21) : ఉపరాష్ట్రపతిని కించపరిచేలా వ్యవహారించిన రాహుల్‌గాంధీ భారతదేశ సమాజానికి, ఉపరాష్ట్రపతికి తక్షణమే క్షమాపణ చెప్పాలని బీజేపీ పార్లమెంట్ ఇంచార్జీ జనార్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఆవరణలో ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్‌ను మిమిక్రి చేస్తూ వెక్కిరించిన టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ తతాంగాన్ని నవ్వుతూ వీడియో తీసిన కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీకి నిరసనగా గురువారం చేవెళ్ల అసెంబ్లీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాహుల్‌గాంధీ చేసిన తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు, కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి అని చెప్పుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కూడా సిగ్గుపడే విధంగా భారత ఉపరాష్ట్రపతిని కించపరిచారని, రాహుల్‌గాంధీ వెంటనే చేసిన తప్పును తెలుసుకుని ఉపరాష్ట్రపతికి, భారత సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు అత్తెల్లి విఠల్‌రెడ్డి, రాము, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, నాయకులు కృష్ణ, బండారి శేఖర్‌రెడ్డి, జయసింహారెడ్డి, గణేష్, మహేష్, దళితమోర్చా మండల అధ్యక్షులు ఆశోక్ తదితరులు ఉన్నారు.

# వివిఎన్‌ఆర్ వీజేఐఈటిలో ముగిసిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 తుది పోటీ





నిజాంపేట్ మేజర్ న్యూస్ : వివిఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 సాఫ్ట్వేర్ ఎడిషన్ గ్రాండ్ ఫినాలే మంగళవారం ప్రారంభమై, నోడల్ సెంటర్ గా ఉన్న కళాశాల ప్రాంగణంలో 36 గంటల పాటు నిర్విరామంగా సాగి రాత్ర 9 గంటల ప్రాంతంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఏఐసిటిఈ తరఫున నోడల్ సెంటర్ హెడ్ యోగేష్ వాద్వాని, నోడల్ సెంటర్ సమన్వయకర్త శివ సిరిపోలు ముఖ్య అతిథులుగాను, జల్ శక్తి మంత్రిత్వ శాఖలోని నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగ, రూర్కిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ, సెంట్రల్ గ్రాండ్ వాటర్ బోర్డ్, సెంట్రల్ వాటర్ కమిషన్ లకి చెందిన పలువురు నిపుణులతో జల వనరులు, పారుదల, కృాఎత్రిమ మేధా రంగాల్లో నిపుణులైన కళాశాలలో అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ హ్యాకథాన్ లో జల్ శక్తి మంత్రిత్వ శాఖ నివేదించిన ఐదు సమస్యలపై సమస్యలకి పరిష్కారాలు రూపొందించడానికి దేశం నలుమూలల నుంచి సుమారు 150 మంది విద్యార్థిని విద్యార్థులు 25 జట్లుగా పాల్గొన్నగా నాలుగు సమస్యలకు చెరొక జట్టు, ఒక సమస్యకు రెండు జట్లు విజేతలుగా ఎంపికయ్యారు. నోడల్ సెంటర్ ఇన్చార్జి, సిఎస్ఇ- ఏఐఎంఎల్ అండ్ లాట్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎ. కౌసర్ నిఖత్, సిఎస్ఈ- డి ఎస్ సి ఎస్ అండ్ ఏ ఐ డి విభాగానికి చెందిన సహాయచార్యులు, హ్యాకథాన్ సమన్వయకర్త డా. ఏ సునంద విజేతలను ప్రకటించారు. ప్రధానాధ్యాపకులు డా. సి. డి. నాయుడు, సంచాలకులు డా. బి. చెన్నకేశవరావులతో సహా సి ఎస్ ఈ సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, ఏఐ అండ్ డేటా సైన్స్ విభాగాధిపతి డా. ఎం. రాజశేఖర్ పాల్గొని విజేతలను అభినందించారు. తెలంగాణలో నాలుగు నోడల్ సెంటర్లలో ఒకటిగా ఎంపికైన వివిఎన్‌ఆర్ విజెఐఇటీ లో ఈ గ్రాండ్ ఫినాలే కార్యక్రమాన్ని కళాశాలలోని సి ఎస్ సి - ఏఐఎంఎల్ అండ్ లాట్, సి ఎస్ ఈ - సి వై ఎస్ డి ఎస్ అండ్ ఏ ఐ డి విభాగాలు నిర్వహించాయి. సోలాపూర్ లోని వాల్ చంద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( ఎకో ప్రొటెక్టర్స్ జట్టు), సిల్ చార్ లోని ఎన్ఐటి (అక్వేరియాస్ జట్టు) నుంచి చెరొక జట్టు ఒక బహుమతిని పంచుకోగా వీఈటి భోపాల్ ( సర్వజ్ఞ జట్టు ), ముంబాయిలోనే వివేకానంద ఎడ్యుకేషన్ సొసైటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( హ్యాష్ కోడర్స్ జట్టు), పూణేలోని విశ్వకర్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( అమ్మి ప్రెసెంట్ జట్టు), నాగపూర్ లోని ప్రియదర్శిని జేఎల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ( హైడ్రోమ్యాపర్స్ జట్టు) విజేతలుగా ఒక్కో జట్టు లక్ష రూపాయల బహుమతిని గెలుచుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఇదిలా ఉండగా తమ కళాశాలలోని మూడవ సంవత్సరం బిటెక్ (సిఎస్ఈ - ఏఐఎంఎల్) విద్యార్థుల జట్టు మరొక జట్టుతో చెన్నైలోని నోడల్ సెంటర్ లో ఇదే తరహాలో జరిగిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ తుది పోటీలో మరొక జట్టుతో బహుమతిని పంచుకొని రూ. 50,000 గెలుచుకుందని ఆ విభాగానికి నేతృాఎత్వం వహిస్తున్న డా. ఎన్ సంధ్య తెలిపారు.

# ఆప్టిక్ హెల్త్ ఆప్టిమైజింగ్: గ్లకోమా మాస్టరీకి మీ సమగ్ర మార్గదర్శి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: గ్లాకోమాను తరచుగా దృశ్యం యొక్క నిశ్శబ్ద దొంగ అనిపిలుస్తారు, ఇది కంటి పరిస్థితుల సమూహం, ఇది సమర్థవంతంగా నిర్వహించబడకపోతే, నియంత్రించబడకపోతే కోలుకోలేని దృష్టినష్టానికి దారితీస్తుంది. ఈ సమగ్ర గైడ్‌లో గ్లాకోమా యొక్క చిక్కులను పరిశోధిద్దాం. ఈ పరిస్థితిని నావిగేట్ చేయడం,మీ విలువైన కంటిచూపును ఎలాకాపాడుకోవాలనే దానిపై అంతర్దృష్టులు, ఆచరణాత్మక సలహాలను అందజేద్దాం. గ్లాకోమాను అర్థం చేసుకోవడం: గ్లాకోమా ఒక బహుముఖ కంటి వ్యాధి, ఆప్టిక్ నరాలు దెబ్బతినడం, సాధారణంగా ఇంట్రాకోక్యులర్ ప్రెషర్ వల్ల కలుగుతుంది. కంటినుండి మెదడుకు దృశ్యమాన సమాచారాన్ని ప్రసారం చేయడంలో ఆప్టిక్ డికీలక పాత్రపోషిస్తుంది. దాని పనితీరులో ఏదైనా రాజీదృష్టి నష్టానికి దారితీస్తుంది. ఎలివేటెడ్ ఒక ప్రబలమైన కారకం అయినప్పటికీ, సాధారణ లేదా తక్కువ సందర్భాలలో కూడా గ్లాకోమా వ్యక్తమవుతుందని గుర్తించడం చాలాముఖ్యం. ఈ పరిస్థితి యొక్క సంక్లిష్టతను నొక్కిచెబుతుంది.

**ముందస్తు గుర్తింపు:** గ్లాకోమాలో దృష్టి నష్టాన్ని నివారించడంలో కీలకం ముందుగా గుర్తించడం. రెగ్యులర్ కంటి పరీక్షలు, ప్రత్యేకించి 40 ఏళ్లు పైబడిన వ్యక్తులకు లేదా గ్లాకోమా కుటుంబ చరిత్ర ఉన్నవారికి, మునుపటి కంటి గాయం లేదా కంటి శస్త్రచికిత్స, స్టెరాయిడ్స్, డయాబెటిస్, హైపర్‌టెన్షన్ వంటి మందుల వాడకం చాలా ముఖ్యమైనవి. కంటిలోని ఇంట్రా ప్రెజర్, గోనియోస్కోపీ, ఆప్టిక్ నరాల పరీక్ష, విజువల్ ఫీల్డ్ టెస్టింగ్‌తో సహా సమగ్ర కంటి పరీక్షలు సకాలంలో రోగ నిర్ధారణ, జోక్యాన్ని ఎనేబుల్ చేస్తాయి.

**చికిత్స ఎంపికలు:** ఒకసారి నిర్ధారణ అయిన తర్వాత, గ్లాకోమా నిర్వహణలో జీవనశైలి మార్పులు, మందులు, లేజర్ థెరపీ, కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్సల కలయిక ఉంటుంది. తరచుగా కంటి చుక్కల రూపంలో ఉండే మందులు, సజల హాస్యం ఉత్పత్తిని తగ్గించడం లేదా దాని డ్రైనేజీని సులభతరం చేయడం ద్వారా ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంటాయి. రోగులు సూచించిన చికిత్సా ప్రణాళికకు కట్టుబడి ఉండటం, పురోగతిని పర్యవేక్షించడానికి రెగ్యులర్ ఫాలో-అప్ అపాయింట్‌మెంట్‌లకు హాజరు కావడం చాలా ముఖ్యం.

**జీవనశైలి మార్పులు:** కొన్ని జీవనశైలి మార్పులు గ్లాకోమా నిర్వహణకు గణనీయంగా దోహదం చేస్తాయి. క్రమమైన వ్యాయామం, సమతుల్య ఆహారం, తగినంత ఆర్ద్రీకరణతో సహా ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం కంటి ఆరోగ్యాన్ని సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. హెవీ వెయిట్ లిఫ్టింగ్, తలను క్రిందికి ఉంచి యోగిక వ్యాయామాలు తప్పక నివారించాలి ఎందుకంటే అవి కంటి లోపల ఒత్తిడిని పెంచుతాయి. అధిక కెఫిన్ తీసుకోవడం నివారించడం, ఒత్తిడిని తగ్గించే పద్ధతులను అనుసరించడం ని నియంత్రించడంలో సహాయపడుతుంది. గ్లాకోమా రోగులలో ప్రయోజనకరమైన ఆహారాలు ఆకుపచ్చ ఆకులతో ఉంటాయి.

కూరగాయలు, ఫ్లేవనాయిడ్లు కలిగిన టీ- రెండూ ఆప్టిక్ నరాలకి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. సాక్ష్యం ధ్యానంతో కూడా ప్రయోజనాన్ని చూపుతుంది.

**పర్యవేక్షణ పురోగతి:** అవసరమైన విధంగా చికిత్స ప్రణాళికను సర్దుబాటు చేయడానికి వ్యాధియొక్క పురోగతిని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం చాలా ముఖ్యం.ఆప్టికల్‌క్ హెరెన్స్‌మోగ్రఫీ, విజువల్‌ఫీల్డ్‌టెస్టింగ్‌వంటిసాంకేతికతలో పురోగతులు కంటియొక్క నిర్మాణ, క్రియాత్మక అంశాలకు సంబంధించిన వివరణాత్మక అంతర్దృష్టులను అందిస్తాయి, చికిత్స సమర్థతను అంచనావేయడంలో సయపడతాయి.

**రోగివిద్య:** రోగులకు జ్ఞానంతో సాధికారత కల్పించడం అనేది సమర్థవంతమైన గ్లాకోమా నిర్వహణకు మూలస్తంభం. వ్యాధియొక్క దీర్ఘకాలిక స్వభావాన్ని అర్థం చేసుకోవడం, మందులు పాటించడం యొక్క ప్రాముఖ్యత, సంభావ్య దుష్ప్రభావాలు రోగులు వారి సంరక్షణలో చురుకుగా పాల్గొనడానికి కీలకమైనవి. గ్లాకోమాకు ముందస్తుగా గుర్తించడం, శ్రద్ధతో చికిత్స పాటించడం, జీవనశైలి మార్పులతో కూడిన బహుముఖ విధానాన్ని కోరుతుంది. ఈ వ్యూహాలను స్వీకరించడం ద్వారా, నేత్ర సంరక్షణ నిపుణులతో కలిసి పనిచేయడం ద్వారా, వ్యక్తులు గ్లాకోమాను సమర్థవంతంగా నిర్వహించగలరు. నియంత్రించగలరు, దృష్టి కోల్పోయే ప్రమాదాన్ని తగ్గించవచ్చు, ప్రకాశవంతమైన, స్పష్టమైన భవిష్యత్తును నిర్ధారిస్తారు. గుర్తుంచుకోండి, మీ కంటి చూపు భర్తీచేయలేనిది -మనమంతా కలిసి దాన్ని కాపాడుకుందాం.

## ఠాగూర్ బాలాజీ సింగ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి



**బోళ్ల యాదగిరి ముదిరాజ్**

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 21) : మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, కల్వకుర్తి, అచ్చంపేట నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్‌కి ఎమ్మెల్సీ ఇవ్వాలని తలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, ముదిరాజ్ సంఘం మండల అధ్యాక్షులు బోళ్ళ యాదగిరి ముదిరాజ్ కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ గత అసెంబ్లి ఎన్నికల్లో ప్రతి గ్రామంలో ఉద్యమకారులను ఏకం చేసి బిఆర్‌ఎస్ పార్టీని గద్దె దించడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ ని అదికారంలోకి తీసుకవచ్చేందుకు ఎంతగానో కృషి చేశారని యాదగిరి ముదిరాజ్ అన్నారు. అధికార పార్టీ బిఆర్‌ఎస్‌ను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ఠాగూర్ బాలాజీ సింగ్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలని ఆయన కోరారు. పార్టీ గెలిపే ముఖ్యంగా పనిచేసిన వారికి ప్రాధాన్యం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు గెలుపే ధ్యేయంగా బాలాజీ సింగ్ ప్రతి గ్రామంలో పర్యటిస్తూ గత ప్రభుత్వం పై పోరాటం చేశారని యాదగిరి ఈ సందర్భంగా తెలిపారు.

## కొత్త రేషన్‌కార్డుల ప్రకటన హర్షణీయం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21): రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేయనున్నట్లు ప్రకటించడం హర్షణీయమని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్‌కుమార్ అన్నారు. గత పదేళ్లుగా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వకపోవడంతో ఎంతో మంది నిరుపేదలు ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రేషన్ బియ్యం రాక తిండిలేక ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారని, కూతురు వివాహం చేస్తే ఆమె వివరాలను రేషన్‌కార్డుల నుంచి తొలగించిన అధికారులు అత్తగారిం ఇంట్లోగల రేషన్‌కార్డులో నమోదు చేయలేకపోయారని తద్వారా ఎంతో మంది లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం మారడంతో రేషన్‌కార్డుల మంజూరుపట్ల కదలిక వచ్చిందని, ఇప్పటికైనా నిరుపేదలు రేషన్‌కార్డులు రావడం హర్షణీయమన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 19 : తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడ్డ కల్వకుర్తి నియోజకవర్గంలో అభివృఎద్ధికి కృఎషి చేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని.. అలాగే నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని పోలేపల్లి, సింగంపల్లి, శెట్టిపల్లి, మాలెపల్లి సర్పంచ్ లు గోదాదేవి సత్యం, బలరాం, ప్రేమలత నరసింహ కోరారు. గురువారం వారు ఆమనగల్లులో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేతగా ఎదిగిన కసిరెడ్డి నారాయణరెడ్డి నిస్వార్థంగా ప్రజాసేవకై రాజకీయాల్లోకి వచ్చి మచ్చలేని నేతగా గుర్తింపు పొందినట్లు ఆయన తెలిపారు. ఆయనకు మంత్రి పదవి ఇచ్చినట్లయితే కల్వకుర్తి నియోజకవర్గం మరింత అభివృఎద్ధి చెందుతుందని వారు ఆశాభవం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉద్యమ నాయకుడు అయిన ఠాగూర్ బాలాజీ సింగ్ కు ఎమ్మెల్సీ పదవి ఇస్తే కల్వకుర్తి ప్రాంతానికి చెందిన వీరు ఎంతో అభివృఎద్ధి చేస్తారని వారన్నారు.

## అయ్యప్ప సన్నిదాన నిర్మాణానికి రూ. 100501ల విరాళం అందజేత

★విరాళదాత మూడావత్ గబ్రునాయక్ ను సత్కరించిన అయ్యప్ప మాలధారణ భక్తులు

నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 21): నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో చేపట్టిన అయ్యప్ప సన్నిదాన నిర్మాణానికి మండల పరిధిలోని చాకలిదానిగుట్టతాండకు చెందిన యువనాయకులు మూడావత్ గబ్రు నాయక్ 100501 రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం హనుమాన్ ఆలయంలో మాలధారణ చేపట్టిన భక్తులతో కలిసి గబ్రునాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సన్నిదాన నిర్మాణానికి తనవంతు తోడ్పాటుగా లక్షా 501 రూపాయల విరాళం చెక్కును మాలధారణ భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా మాలధారణ భక్తులు విరాళదాతను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## నిరుపేద ఆడబిడ్డ వివాహానికి డోకూరి సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 21) : మండల పరిదిలోని మాధాయిపల్లి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన గుళ్ళ మణెమ్మ యాదయ్య దంపతుల కుమార్తె రజిత వివాహం నిక్షయం కాగా మణెమ్మ యాదయ్యల ఆర్థిక పరిస్థితి స్థానిక నాయకులు బయ్య రవికుమార్ ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి రజిత వివాహానికి తన వంతు సహకారంగా స్థానిక నాయకుల ద్వారా 5వేల రూపాయలు ఆర్థిక సాహయం అందజేశారు. అదేవిధంగా గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ఆయిల్ రాఘవేందర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి 3వేల రూపాయలు ఆర్థిక సాహయం బాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మల్లెకిడి అంబాజీ, వెల్జాల్ గ్రామ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్, స్థానిక నాయకులు భయ్యా రవికుమార్, చిలకం ఆంజనేయులు, టి భాస్కర్, వార్డు సభ్యులు ఎం. ఎల్లయ్య, నాయకులు చిలకం రామస్వామి, ఎం.అశోక్, సి రవి, బి అంజయ్య, సి రవి, కోనేటి దశరథం, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 21 ఆమనగల్లు పట్టణంలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గురువారం గ్రీన్ మేకర్ అసోసియేషన్ సభ్యులు చారిజబుల్ మైక్ సెట్ ను బహుకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో స్థిరపడి పేద విద్యార్థులకు సహాయం చేయాలని సూచించారు. గత 12 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తమ సంస్థ సేవలు అందిస్తుందని,తమ సేవా కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ ఎం వెంకటయ్య అసోసియేషన్ సభ్యులు సురేష్ కుమార్ రవి కిరణ్ మల్లేష్ లక్ష్మణ్ నరసింహ రంగారావు దినేష్ చంద్రశేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 21 : ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ఉదయ నగర్ కాలనీ చెందిన మారోజు గోదవరమ్మ మృఎతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్ మృఎతురాలి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఉప్పల వెంకటేష్ వారి కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుడు నాగిళ్ళజగన్ చేతుల మీదుగా మృఎతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గంజి పురుషోత్తం, దార్ల వినోద్, వనం శేఖర్, గుజ్జరి శ్రీను, తదితరులుపాల్గొన్నారు.

## కేజీబీవీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు దరఖాస్తుకు ఆహ్వానం

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 21) ః చేవెళ్ల మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్న రెండు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలని చేవెళ్ల కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి గురువారం ఓ ప్రకనటలో తెలిపారు. కస్తూర్బాగాంధీ పాఠశాలలో పనిచేసేందుకు ఒక అటెండర్, ఒక వాచ్‌మెన్ ఉద్యోగాల కోసం దరఖాస్తు కోరడం జరిగిందన్నారు. ఈ పోస్టుల దరఖాస్తుకు 10వ తరగతి పూర్తి చేసిన వారు అర్హులని, ఉద్యోగంలో చేరిన వారికి ప్రతి నెల వేతనం రూ.9750 ఇవ్వడం జరుగుతుందన్నారు. చేవెళ్ల మండలంకు చెందిన వారై ఉండాలని, అసక్తి ఉన్నవారు ఈనెల 26వ తేది వరకు చేవెళ్లలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9100439368లకు సంప్రదించాలన్నారు.